ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY
పల్నాడు జిల్లా వార్తలు
5
బుధవారం 21 ఫిబ్రవరి 2024





ఆళ్లతో.. జగన్ కాళ్ల బేరం



- ఇద్దరు ఎంపీలతో రాయబారం
- ఓటమి భయంతో సీఎం తత్తరపాటు
- నిన్న పనికిరాలేదు.. నేడు ఆయనే దిక్కని పిలుపు
- వైఎస్ షర్మిలతో ఆళ్ల చెలిమి మూణ్ణాళ్ల ముచ్చటే
- రామకృష్ణారెడ్డి రీ ఎంట్రీతో గంజికి చెక్ పెట్టినట్టేనా..

గుంటూరు, ఫిబ్రవరి 20 (ఆంధ్రజ్యోతి): ఓటమి భయం వెంటాడుతుండటంతో ముఖ్యమంత్రి జగన్ అభ్యర్థుల ఎంపికలో తత్తర పాటుకు గురవుతున్నారు. సిట్టింగ్‌లను తారు మారు చేయటమో లేక తీసివేయటమో చేస్తే గెలుపు సాధ్యమవుతుందనే దింపుడు కల్లం ఆశతో వెనుకడుగులు వేస్తున్నారు. మంగళగిరి సిట్టింగ్ ఎమ్మెల్యే ఆళ్ళ రామకృష్ణారెడ్డికి తిరిగి సీటిస్తే గెలిచే అవకాశాల్లేవని తన సర్వేల ద్వారా తెలుసుకున్న జగన్ మంగళగిరికి గంజి చిరంజీవిని ఇన్‌చార్జిగా నియమించడం ద్వారా ఆళ్లకు పొగబెట్టారు. చిరంజీవి నియామకం రోజే ఆళ్ల ఎమ్మెల్యే పదవికి, వైసీపీకి రాజీనామా చేస్తున్నట్లు ప్రకటించి షర్మిలతో పాటు కాంగ్రెస్‌లో చేరిన విషయం తెలిసిందే. ఇకపై ఆమె వెంటే ఉంటానని కాంగ్రెస్ అధిష్ఠానం ఆదేశిస్తే మంగళగిరి నుంచైనా ఆ పార్టీ తరపున పోటీ చేసేందుకు సిద్ధమని ఆళ్ల ప్రకటించారు. దీంతో తాడేపల్లి ప్యాలెస్‌లో వణుకు పుట్టింది. మంగళగిరి నుంచి ఆళ్ళ కాంగ్రెస్ అభ్యర్థిగా బరిలోకి దిగితే ఆ నియోజకవర్గంలో వైసీపీ ఘోర పరాజయం ఖాయమని భావించారు. ఎలాగైనా టీడీపీ యువనేత లోకేశ్‌ను ఓడించాలని ఆశతో ఉన్న సీఎం జగన్ ఆళ్ల విషయంలో రాజీపడుతూ కాళ్ల బేరానికి దిగారు. ఎలాగైనా ఆళ్లను ఒప్పించి తిరిగి వైసీపీలోకి తీసుకొచ్చేందుకు ఇద్దరు ఎంపీలను రంగంలోకి దించారు. వారిలో ఒకరు స్వయానా ఆళ్ల సోదరుడు అయోధ్య రామిరెడ్డి కాగా రెండో ఎంపీ విజయసాయిరెడ్డి వీరిద్దరు కొద్ది రోజులుగా ఆళ్లను తరచుగా కలుస్తూ తిరిగి వైసీపీలో చేరాల్సిందిగా బతిమిలాడటం జరిగింది. ఆళ్ల కాంగ్రెస్‌లో చేరటం మూలంగా అన్న అయోధ్య రామిరెడ్డికి కూడా రాజకీయంగానే కాకుండా వ్యాపార వ్యవహారాల రీత్యా కూడా ఇబ్బందులు ఎదురవుతాయని భావించారు. దీంతో ఆయన కూడా ఆళ్లపై ఒత్తిడి పెంచారు. ఎంపీ విజయసాయిరెడ్డి కూడా ఇప్పటికే రెండు, మూడు సార్లు ఆళ్లను కలుసుకుని ఫోన్‌లో సీఎం జగన్‌తో మాట్లాడించినట్లు సమాచారం. ఎట్టకేలకు ఆయన్ను ఒప్పించి మంగళవారం సీఎంవోకు తోడ్కొని వెళ్లి జగన్‌తో కలిపారు. సిట్టింగ్ ఎమ్మెల్యేగా ఉన్న ఆళ్లను రప్పించి చిరంజీవి ని ఇన్‌చార్జిగా నియమించటం తప్పేనని జగన్ ఒప్పుకున్నట్లు తెలిసింది. జగన్ సారీ చెప్పడంతో తిరిగి వైసీపీలో చేరేందుకు ఆళ్ల అంగీకరించారని తెలిసింది. వాస్తవానికి ఆళ్లకు బదులుగా నియమించిన చిరంజీవికి గెలుపు అవకాశాలు లేవని అధిష్ఠానం గ్రహించినట్లు సమాచారం. పైగా అందరినీ కలుపుకొని వెళడంలో కూడా చిరంజీవి విఫలమయ్యారని భావించటంతో తిరిగి ఆళ్లను దగ్గరకు తీసుకున్నారు. అయితే తిరిగి ఎమ్మెల్యే అభ్యర్థిగా బరిలోకి రామకృష్ణారెడ్డిని దించుతారో లేదనేది మాత్రం ప్రశ్నార్థకంగా మారింది. కాగా ఆళ్లకే తిరిగి సీటు ఇస్తామని సీఎం హామీ ఇవ్వడం మూలంగానే వైసీపీలో చేరినట్లు ఆయన అనుయాయులు చెబుతున్నారు.



పన్ను వసూలుపై పర్యవేక్షణ కొరవడింది. లక్ష్యాల మేర పన్ను వసూలు జరగటం లేదు. వినుకొండ, అద్దంకి, దాచేపల్లి, మంగళగిరి, తాడేపల్లి మునిసిపాల్టీలు వసూలులో ముందుండగా చిలకలూరిపేట పురపాలక సంఘం చతికిలపడింది. సాధారణ నిధుల నుంచి చేపట్టే పనులు బిల్లులు చెల్లింపుల్లో జాప్యం జరుగుతుండటంతో కాంట్రాక్టర్లు పనులను నిలిపి వేస్తున్నారు. ప్రణాళికా విభాగం పర్యవేక్షణ లేకపోవటం వలనే ఈ ఆదాయాన్ని మునిసిపాలిటీలు రాబట్టుకోలేక పోతున్నాయి. మార్చి 31 నాటికిపురాల్లో మునిసిపాలిటీలు ఏ మేరకు పన్ను వసూలు చేస్తాయో చూడాలి.

పన్ను వసూలు 35.80 శాతమే..

- 40 రోజులు.. రూ 319 కోట్లు..
- పురాల్లో పన్ను వసూలు సాధ్యమేనా ?
- వసూళ్లపై ఎన్నికల ప్రభావం
- గత ఏడాది కంటే తగ్గిన వసూళ్లు
- బకాయిల వసూళ్లలో నిర్లక్ష్యం
- పన్ను వసూలు లక్ష్యం రూ.496.95 కోట్లు
- వసూలైన పన్ను రూ.177.92 కోట్లు



(నరసరావుపేట, ఆంధ్రజ్యోతి) ఆదాయ వనరులను పెంపొందించుకోవటంలో మునిసిపాలిటీలు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నాయి. ఆస్తి, నీటిపన్ను బకాయిలు పేరుకుపోయాయి. ప్రకటనలు, తాత్కాలిక ఆక్రమణల పన్నులను భారీగా కోల్పోతున్నాయి. పన్ను వసూలుపై పర్యవేక్షణ కొరవడింది. లక్ష్యాల మేర పన్ను వసూలు జరగటం లేదు. ఆయా విభాగాల సిబ్బంది అలసత్వాన్ని ప్రదర్శిస్తుండటంతో పన్నుల వసూలు నత్తనడకన సాగుతోంది. ఆస్తి, నీటి పన్నులు పల్నాడు, బాపట్ల, గుంటూరు జిల్లాల్లో రూ.496.95 కోట్లు వసూలు చేయాలి. ఇప్పటి వరకు రూ.177.92 కోట్లు వసూలైంది. 35.80 శాతం మాత్రమే ఇప్పటికి పన్నులు వసూలు చేశారు. గత ఏడాది కంటే వసూలు గణనీయంగా తగ్గింది. ఎన్నికల ప్రభావం పన్ను వసూలుపై పడిందని అంచనా వేస్తున్నారు. వినుకొండ, అద్దంకి, దాచేపల్లి, మంగళగిరి, తాడేపల్లి మునిసిపాల్టీలు వసూలులో ముందుండగా చిలకలూరిపేట పురపాలక సంఘం చతికిలపడింది.

నీటిపన్ను వసూలు నామమాత్రం..

గుంటూరు కార్పొరేషన్ సహా మూడు జిల్లాల్లోని అన్ని మునిసిపాలిటీల్లో ఆస్తిపన్ను రూ.408.42 కోట్లు వసూలు చేయాల్సి ఉంది. ఇప్పటివరకు రూ.160.25 కోట్లు వసూలైనట్టు డీఎంఏ కార్యాలయాల లెక్కలు తెలియజేస్తున్నాయి. వసూలు 29.23 శాతంగా ఉంది. నీటిపన్ను వసూలు నామమాత్రంగా ఉంది. తాగునీటి పన్ను రూ.88.53 కోట్లు వసూలు చేయాలి. ఇప్పటికి రూ.17.67 కోట్లు మాత్రమే పన్ను వసూలు చేయగలిగారు. నీటిపన్ను వసూలు 19.95 శాతంగా ఉంది. ట్రేడ్ లైసెన్స్, షాపింగ్ కాంప్లెక్స్‌లు, ఇతర అద్దెలు, వ్యాపార ప్రకటనలు తదితర ఆదాయం గణనీయంగా తగ్గింది. ఉన్నతాధికారులు ఏరోజుకారోజు పన్ను వసూలుపై సమీక్షిస్తున్నా మునిసిపాలిటీల్లో అధికారులు, సిబ్బంది నిర్లక్ష్యాన్ని వీడటం లేదు. దీని వల్లే పన్ను వసూలులో జాప్యం జరుగుతోంది. గుంటూరు కార్పొరేషన్‌లో దాదాపు రూ.15 కోట్లు ప్రభుత్వ సంస్థలకు సంబంధించిన పన్ను బకాయిలు పేరుకుపోయాయి. సత్తెనపల్లి పురపాలక సంఘంలో ఎఫ్‌సీఐ రూ.3.13 కోట్లు చెల్లించాల్సి ఉన్నట్లు అధికారులు చెబుతున్నారు. అన్ని పురపాలక సంఘాల్లో ప్రభుత్వ కార్యాలయాలు, ప్రభుత్వ ఆస్తులకు సంబంధించిన పన్ను బకాయిలు పేరుకుపోయాయి.

ప్రణాళికా విభాగం పర్యవేక్షణ కరువు..

అభివృద్ధి పనుల నిర్వహణ, కాంట్రాక్ట్ కార్మికుల జీతాల చెల్లింపులు పురపాలక సంఘాల్లో జాప్యం జరుగుతోంది. సకాలంలో పన్ను వసూలు కాకపోవటం వలనే ఈ పరిస్థితి నెలకొంది. సాధారణ నిధుల నుంచి చేపట్టే పనులు బిల్లులు చెల్లింపుల్లో జాప్యం జరుగుతుండటంతో కాంట్రాక్టర్లు పనులను నిలిపి వేస్తున్నారు. ప్రకటనల పన్ను వసూలు కూడా ఆలస్యమవుతోంది. పట్టణాల్లో ఏర్పాటు చేస్తున్న ప్రకటనల బోర్డులకు, పన్ను వసూలుకు పొంతన లేదు. ప్రకటన పన్ను భారీగా పక్కదారి పడుతోంది. దీనిలో అధికారపార్టీ నేతలు పన్ను ఎగవేస్తున్నారు. తాత్కాలిక ఆక్రమణలు పన్ను వసూలు చేయడంలో సంబంధితులు పట్టీపట్టనట్టు వ్యవహరిస్తున్నారు. ప్రకటనలు, తాత్కాలిక ఆక్రమణల పన్నుల ఆదాయాన్ని పెంచుకోవటంలో మునిసిపల్ అధికారులు విఫలమవుతున్నారు. ప్రణాళికా విభాగం పర్యవేక్షణ లేకపోవటం వలనే ఈ ఆదాయాన్ని మునిసిపాలిటీలు రాబట్టుకోలేక పోతున్నాయి. పన్ను వసూలు వేగవంతం చేయాలని ఉన్నతాధికారులు ఆదేశిస్తున్నా వారి మొర మునిసిపల్ అధికారులు ఆలకించే పరిస్థితి లేదు. మార్చి 31 నాటికి పురాల్లో ఆస్తి పన్ను రూ.248.17 కోట్లు, తాగునీటి పన్ను రూ.70.86 కోట్లు వసూలు చేయాల్సి ఉంది. మునిసిపాలిటీలు ఏ మేరకు వసూలు చేస్తాయో చూడాలి.

మునిసిపాలిటీల వారీగా ఆస్తి పన్ను వసూలు ఇలా..

మునిసిపాలిటీ	లక్ష్యం కోట్లలో	వసూలైన పన్ను కోట్లలో	శాతం
నరసరావుపేట	16.37	7.17	43.80
చిలకలూరిపేట	15.44	4.04	25.80
వినుకొండ	4.71	3.97	84.30
సత్తెనపల్లి	7.07	3.04	43.00
మాచర్ల	5.48	2.45	44.70
పిడుగురాళ్ళ	5.24	2.83	54.00
దాచేపల్లి	1.97	1.31	66.70
గురజాల	1.43	0.66	46.30
గుంటూరు	256.40	82.21	32.10
తెనాలి	24.61	12.32	50.10
మంగళగిరి, తాడేపల్లి	33.93	19.94	58.76
పొన్నూరు	5.61	3.10	55.20
బాపట్ల	8.98	4.21	46.90
రేపల్లె	5.24	2.91	55.60
చీరాల	11.38	6.95	61.10
అద్దంకి	4.16	3.18	76.40

జల్‌జీవన్.. నాశిరకం



వయ్యకల్లులో పచ్చగా వస్తున్న తాగునీరు

- ఊడిపోయిన పైపులు, కుళాయిలు
- కాంట్రాక్టర్ల జేబులు నింపిన పథకం
- పనులపై కొరవడిన అధికారుల పర్యవేక్షణ
- రూ.కోట్లు ఖర్చు చేసినా గ్రామీణులకు అందని తాగునీరు

శావల్యాపురం, ఫిబ్రవరి 20: రూ.కోట్లు ఖర్చుచేశారు.. పైపులు, కుళాయిలు ఊడిపోయాయి. తవ్విన రోడ్లను పూడ్చలేదు. ప్రజలకు తాగునీరు అందలేదు.. మొత్తం మీద కాంట్రాక్టర్ల జేబులు నిండాయి. ఇదీ కేంద్ర ప్రభుత్వం జల్‌జీవన్ మిషన్ పథకం తీరు. గ్రామీణ ప్రాంతాలలోని ప్రజలకు ఇంటింటికీ కుళాయి ఏర్పాటు చేసి స్వచ్ఛమైన తాగునీరు అందించాలన్న లక్ష్యంతో కేంద్ర ప్రభుత్వం జల్‌జీవన్ మిషన్ పథకం మంజూరు చేసింది. అయితే కాంట్రాక్టర్లు నాశిరకం పనులతో పథకాన్ని నీరుగార్చి జేబులు నింపుకున్నారు. మండలంలోని కారుమంచిలో రూ.36.5 లక్షలు, వయ్యకల్లులో రూ.50 లక్షలు, గుంటుపాలెంలో రూ.14 లక్షలు, కొత్తలూరులో రూ.22 లక్షలు, గంటవారిపాలెంలో రూ.48 లక్షలతో పైప్‌లైన్లు, ఇంటింటికీ కుళాయిలు ఏర్పాటు చేశారు. చిన్నకంచెర్లలో రూ.50 లక్షలతో, వేల్పూరు పంచాయతీలో రూ.1.81 కోట్లతో పనులు తుదిదశకు చేరాయి. అయితే ఆయా గ్రామాల్లో పైప్‌లైన్‌లు, కుళాయిలు వేశారే గానీ నెలల వ్యవధిలోనే కొన్నిచోట్ల పైపులు, కుళాయిలు ఊడిపోయాయి. తాగునీటి పథకాల నిర్వహణ సక్రమంగా లేకపోవడంతో అంత ఖర్చు చేసినా ప్రజలకు తాగునీరు అందట్లేదు. కారుమంచి, వయ్యకల్లు, గుంటుపాలెంలో పైప్‌లైన్‌లు సక్రమంగా వేయలేదు. అవి కూడా నాశిరకం పైపులు వాడడంతో అవి వేసిన కొద్దిరోజులకే కొన్ని చోట్ల పూడిపోగా, మరికొన్ని చోట్ల ఊడిపోయాయి. దీంతో రోజుకు నాలుగు బకెట్లు కూడా నీరు రావట్లేదు. వచ్చే కొద్దినీరు కూడా పచ్చగా వస్తుండడంతో తాగలేకపోతున్నామని గ్రామస్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కొత్తలూరులో పైప్‌లైన్ వేసి 8 నెలలు గడుస్తున్నా 2 నెలలు కూడా సక్రమంగా నీరివ్వలేదని గ్రామస్థులు వాపోతున్నారు. గంటవారిపాలెంలో తాగునీటి చెరువు బాగుచేయకుండానే పైప్‌లైన్ వేశారు. దీంతో అవి నిరుపయోగంగా మారాయి. పైప్‌లైన్ల కోసం రోడ్డుపై గాడులు తీసి బాగున్న రోడ్లను చెడగొట్టారని గ్రామస్థులు మండిపడు తున్నారు. గాడులు పూడ్చక పోవడంతో అవి డ్రెయినేజీలకు అడ్డు పడి మురికినీరు పోక ఇబ్బందులు పడుతున్నామంటున్నారు. పైపుల కోసం తీసిన గాడులు మూయకపోవడంతో ఇళ్లలోకి వెళ్లేందుకు ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయి. అన్నవరప్పాడు ఏబీసీ కెనాల్ నుంచి వేల్పూరులో తాగునీటి చెరువుకు పైప్‌లైన్ వేసేందుకు రైల్వే అధికారులు అనుమతులు ఇవ్వలేదు. దీంతో పనులు మధ్యలోనే ఆగిపోయాయి. గతంలో చేసిన పనులే సక్రమంగా లేవని ప్రజలు ఆరోపిస్తుంటే మరో 4 గ్రామాలకు కొత్తగా నిధులు మంజూరయ్యాయని అధికారులు ప్రకటించడంతో విమర్శలు వెల్లువెత్తున్నాయి.



గుంటుపాలెంలో ఊడిపోయిన పైపులు



వయ్యకల్లులో ఇళ్ల ముందు అడ్డంగా వేసిన పైప్‌లైన్లు

10 ఇసుక రీచ్‌లకు అనుమతి



- పల్నాడులో ఆరు, గుంటూరులో నాలుగు
- మాన్యువల్‌గానే ఇసుక తీయాలని నిబంధన
- యంత్రాల వినియోగాన్ని అధికారులు అరికట్టేనా?


గుంటూరు, ఫిబ్రవరి 20 (ఆంధ్రజ్యోతి): ఉమ్మడి గుంటూరు జిల్లాలో కొత్తగా 10 ఇసుక రీచ్‌లకు పర్యావరణ అనుమతులు లభించాయి. ఇటీవల జరిగిన స్టేట్ ఎన్విరాన్‌మెంట్ ఇంపాక్ట్ ఎసెస్‌మెంట్ అథారిటీ ఆంధ్రప్రదేశ్(ఎస్‌ఈఐఏఏ ఏపీ) సమావేశంలో అనుమతులపై నిర్ణయాన్ని తీసుకున్నది. వాటిల్లో ప్రస్తుత పల్నాడు జిల్లాలో ఆరు, గుంటూరులో నాలుగు రీచ్‌లున్నట్లు అధికారవర్గాలు తెలిపాయి. అయితే ఇసుక తవ్వకాలన్నీ మాన్యువల్ పద్ధతిలోనే జరపాలని షరతు పెట్టింది. అది కూడా ఏడాది మాత్రమే ఈ అనుమతులు అమలులో ఉంటాయని పేర్కొన్నది. పల్నాడులో ఈసీలను అక్కడి ఏడీ, గుంటూరులో డీడీ పేరు మీద మంజూరు చేసింది. ఈ నెల 7 నుంచే అనుమతులు జారీ అయ్యాయి. పల్నాడు జిల్లాలో అమరావతి మండలం దిడుగులో 4.930 హెక్టార్లు, పొందుగులలోని సర్వే నెంబరు.2లో 4.860 హెక్టార్లు, అచ్చంటపేట మండలంలోని డీ కోనూరులో సర్వే నెంబరు.331లో 3.930 హెక్టార్లు, అంబడిపూడిలోని సర్వే నెంబరు.1లో 4.830 హెక్టార్లు, అంబడిపూడి-1లో 4.830 హెక్టార్లు, అంబడిపూడి-2లో 4.840 హెక్టార్లలో ఇసుక తవ్వకాలకు ఈసీ అనుమతులను మంజూరు చేసింది. ప్రస్తుత గుంటూరు జిల్లాలోని కొల్లిపర మండలం మున్నంగిలో సర్వే నెంబరు.661లో 4.886 హెక్టార్లు, తాడేపల్లి మండలం గుండిమెడలో 4.971 హెక్టార్లు, కొల్లిపర మండలం బొమ్మువానిపాలెంలో 4.840 హెక్టార్లు, బొమ్మువానిపాలెం-15లో సర్వే నెంబరు 128లో 4.80 హెక్టార్లలో అనుమతులు వచ్చాయి. ఆయా గ్రామాల్లోని సర్వే నెంబర్లలో మాత్రమే ఇసుకని మాన్యువల్ పద్ధతిలో తవ్వేందుకు గనులశాఖ అనుమతులు మంజూరు చేయాలి. ఎన్‌జీటీ ఉత్తర్వులకు లోబడి ఈ అనుమతులు వచ్చినందున ఎలాంటి యంత్రాలను ఇసుక తవ్వకాలకు వినియోగించరాదు.

మాన్యువల్ పద్ధతిలో జరిగేనా...

మాన్యువల్ పద్ధతిలోనే ఇసుక తవ్వకాలు చేపట్టాలని ఎస్‌ఈఐఏఏ ఏపీ ఈసీలను మంజూరు చేస్తూ స్పష్టంగా పేర్కొన్నది. అయితే జిల్లాలో మాన్యువల్ పద్ధతికి స్వస్తి చెప్పి ఎన్నో ఏళ్లు అయింది. ఇప్పుడు అంతా యంత్రాల మయమే. డ్రెడ్జర్లు, ఎక్స్‌కవేటర్లు పెట్టి ఇసుకని తోడి లారీలు, టిప్పర్లలోకి నింపుతున్నారు. మాన్యువల్ పద్ధతిలో అయితే ఒక్కో రీచ్‌లో రోజుకు కనీసం 20 లారీలు కూడా లోడింగ్ చేయలేరు. ఈ నేపథ్యంలో దొంగచాటుగా యంత్రాలు వినియోగిస్తూనే ఉంటారు. దీనిని మైనింగ్ అధికారులు ఏ విధంగా అరికడతారోచూడాలి.



పరదాల మాటున పాఠశాల మరుగుదొడ్డి



తరగతి గదులు చాలక చెట్లకిందనే కూర్చొన్న మిలటరీ కాలనీ పాఠశాల విద్యార్థులు

నేలబారు చదువులు

- ఎక్కడికక్కడే నాడు-నేడు పనులు
- రెండేళ్లుగా నిలిచిన భవన నిర్మాణాలు

పిడుగురాళ్ల, ఫిబ్రవరి 20: నాడు-నేడుతో పాఠశాలల రూపురేఖలు మార్చేస్తున్నామంటూ ప్రభుత్వం గొప్పలు చెప్తున్నది. అయితే క్షేత్రస్థాయిలో ఆ మాటలు అడుగు ముందుకు.. ఆరడుగులు వెనక్కి అన్న చందంగా మారాయి. మరో నెల రోజుల్లో పదో తరగతి పరీక్షలు ప్రారంభం కానున్నా విద్యార్థులకు నేలబారు చదువులే దిక్కయ్యాయి. నిధుల కొరతతో రాజుపాలెం మండలం నెమలిపురి పాఠశాలలో నిర్మాణ పనులు నిలిచి ఏడాది కావస్తుంది. గదులు సరిపోక అసంపూర్తిగా ఉన్న గదులలో నేలపైనే విద్యార్థులను కూర్చోబెడుతున్నారు. పిడుగురాళ్ల జడ్పీ పాఠశాలలో సుమారు కోటి రూపాయల వ్యయంతో రెండు అంతస్తుల భవనాన్ని నిర్మించేందుకు అష్టకష్టాలు పడ్డారు. సిమెంట్ పనులు పూర్తిచేసినా ఫ్లోరింగ్, తలుపులు, కిటికీలు, విద్యుత్, పెయింటింగ్ పనులు నిలిచిపోయాయి. స్థానిక ఎల్‌ఈ పాఠశాల భవన నిర్మాణ పనులు నిధుల కొరతతో నిలిచి దాదాపు రెండేళ్లవుతుంది. దీంతో విద్యార్థులు చాలీచాలని ఇరుకు గదుల్లోనే కూర్చోవాల్సి వస్తుంది. రైల్వేస్టేషన్ రోడ్డులోని జమున స్కూల్ భవనం కూల్చివేసి నాడు-నేడులో చేపట్టిన పనులు శ్లాబు లెవల్ వరకు ఆగిపోయాయి. ఈ పాఠశాలను సమీపంలోని ఓ ప్రైవేటు రేకుల గదుల్లో చాలీచాలని వసతుల మధ్య నిర్వహిస్తున్నారు. దీనికి చెల్లించాల్సిన అద్దెను ఉపాధ్యాయులు దాతల సహాయంతో నెట్టుకొస్తున్నారు. నిధుల కొరతతో పనులను పూర్తి చేయడంపై ఉపాధ్యాయులు, ఎస్ఎంసీ సభ్యులు చేతులెత్తేశారు.



నిర్మాణం నిలిచిపోయిన పిడుగురాళ్లలోని జమున స్కూల్ భవనం

- 127 కేంద్రాలు.. 29,244 మంది విద్యార్థులు
- పరీక్షా కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలు చేయాలి
- ఇన్‌చార్జి డీఆర్వో అజయ్‌కుమార్ ఆదేశాలు



సమావేశంలో మాట్లాడుతున్న ఇన్‌చార్జి డీఆర్వో అజయ్‌కుమార్, అధికారులు

పది పరీక్షలకు పటిష్ఠ ఏర్పాట్లు

నరసరావుపేట, ఫిబ్రవరి 20: జిల్లాలో పదో తరగతి పరీక్షలను పకడ్బందీగా, పారదర్శకంగా, నిస్పక్షపాతంగా నిర్వహించేలా చర్యలు చేపట్టాలని ఇన్‌చార్జి డీఆర్వో అజయ్‌కుమార్ అధికారులను ఆదేశించారు. పరీక్షలకు సంబంధించి ఆయన ఛాంబర్‌లో మంగళవారం సంబంధిత అధికాలతో సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పరీక్షల నిర్వహణకు జిల్లాలో 127 కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. 29,244 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరవుతారన్నారు. కేంద్రాలలో అవసరమైన మౌలిక వసతులను ఏర్పాటు చేయాలన్నారు. నిరంతర విద్యుత్, తాగునీటి వసతి, ప్రథమ చికిత్స కేంద్రాలను ఏర్పాటు చేయాలన్నారు. కేంద్రాల సమీపంలో జిరాక్స్ సెంటర్లు మూసివేయాలని, 144 సెక్షన్ అమలు పరచాలని అధికారు లను ఆదేశించారు. అన్ని శాఖలు సమన్వయం, సహకారంతో ఎటువంటి ఆటంకాలు లేకుండా పరీక్షలు నిర్వహించాలని సూచించారు. ప్రశ్నాపత్రాలు, జవాబు పత్రాలను భద్రపరిచేందుకు స్ట్రాంగ్ రూములు పటిష్ఠంగా ఉండాలన్నారు.

ఫిల్మ్ అండ్ టెలివిజన్ సంస్థల్లో ప్రవేశానికి



దిక్సూచి DIKSUCHI

పుణెలోని ఫిల్మ్ అండ్ టెలివిజన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇండియా(ఎఫ్‌టీఐఐ), కోల్‌కతాలోని సత్యజిత్ రే ఫిల్మ్ అండ్ టెలివిజన్ ఇన్‌స్టిట్యూట్(ఎస్‌ఆర్ఎఫ్‌టీఐ) ఉమ్మడిగా 'జాయింట్ ఎంట్రెన్స్ టెస్ట్(జెట్) 2023-24' నోటిఫికేషన్‌ను విడుదల చేశాయి.

» గ్రూప్-ఏ కోర్సులు(పీజీ డిప్లొమా)

- రెండేళ్ల వ్యవధి గల ఎలక్ట్రానిక్ అండ్ డిజిటల్ మీడియా మేనేజ్‌మెంట్, మూడేళ్ల వ్యవధి గల ప్రొడక్షన్ ఫర్ ఫిల్మ్ అండ్ టెలివిజన్, యానిమేషన్ సినిమా కోర్సులను ఎస్‌ఆర్ఎఫ్‌టీఐ అందిస్తోంది. మూడేళ్ల వ్యవధి గల ఆర్ట్ డైరెక్షన్ అండ్ ప్రొడక్షన్ డిజైన్, రెండేళ్ల వ్యవధి గల స్క్రీన్ యాక్టింగ్, స్క్రీన్ రైటింగ్(ఫిల్మ్, టీవీ, వెబ్ సిరీస్) కోర్సులను ఎఫ్‌టీఐఐ అందిస్తోంది.
- మూడేళ్ల వ్యవధి గల యానిమేషన్ అండ్ విజువల్ ఎఫెక్ట్స్ డిజైన్ అనే యూజీ సర్టిఫికెట్ కోర్సు కూడా ఎఫ్‌టీఐఐలో ఉంది.

» గ్రూప్-బీ కోర్సులు(పీజీ డిప్లొమా)

- డైరెక్షన్ అండ్ స్క్రీన్ ప్లే రైటింగ్, సినిమాటోగ్రఫీ, ఎడిటింగ్, సౌండ్ రికార్డింగ్ అండ్ డిజైన్ కోర్సులు రెండు ఇన్‌స్టిట్యూట్‌లలో అందుబాటులో ఉన్నాయి. ఒక్కో కోర్సు వ్యవధి మూడేళ్లు. వీటితోపాటు గ్రూప్-ఏ విభాగంలోని ఆర్ట్ డైరెక్షన్ అండ్ ప్రొడక్షన్ డిజైన్, స్క్రీన్ యాక్టింగ్ కోర్సులను మాస్టర్స్ డిగ్రీకి సమానమైనవిగా ఏఐయూ గుర్తించింది.

» గ్రూప్-సీ కోర్సులు

- **పీజీ డిప్లొమా:** ఎలక్ట్రానిక్ అండ్ డిజిటల్ మీడియా మేనేజ్‌మెంట్‌కు సంబంధించి డైరెక్షన్ అండ్ ప్రొడక్షన్, సినిమాటోగ్రఫీ, ఎడిటింగ్, సౌండ్, రైటింగ్ కోర్సులు ఉన్నాయి. ఒక్కోదాని వ్యవధి రెండేళ్లు. వీటిని ఎస్‌ఆర్ఎఫ్‌టీఐ అందిస్తోంది.
- **పీజీ సర్టిఫికెట్:** డైరెక్షన్, ఎలక్ట్రానిక్ సినిమాటోగ్రఫీ, వీడియో ఎడిటింగ్, సౌండ్ రికార్డింగ్ అండ్ టెలివిజన్ ఇంజనీరింగ్ కోర్సులు ఉన్నాయి. ఒక్కోదాని వ్యవధి ఏడాది. ఇవి ఎఫ్‌టీఐఐలో అందుబాటులో ఉన్నాయి. వీటికి ఏఐసీటీఈ గుర్తింపు ఉంది.

అర్హత వివరాలు: పీజీ డిప్లొమా(ఆర్ట్ డైరెక్షన్ అండ్ ప్రొడక్షన్ డిజైన్) కోర్సుకు డిగ్రీ(అప్లయిడ్ ఆర్ట్స్/ఆర్కిటెక్చర్/పెయింటింగ్/స్కల్ప్చర్/ఇంటీరియర్ డిజైన్) ఉత్తీర్ణులై ఉండాలి. యూజీ సర్టిఫికెట్(యానిమేషన్ అండ్ విజువల్ ఎఫెక్ట్స్ డిజైన్) కోర్సుకు ఇంటర్/పన్నెండోతరగతి/ కనీసం రెండేళ్ల వ్యవధి గల డిప్లొమా పూర్తిచేసి ఉండాలి. మిగిలిన కోర్సులకు గుర్తింపు పొందిన యూనివర్సిటీ నుంచి ఏదేని డిగ్రీ పూర్తిచేసి ఉండాలి. ప్రస్తుతం చివరి సంవత్సర పరీక్షలు రాసేవారు కూడా దరఖాస్తు చేసుకోవచ్చు.

జెట్ 2023-24 వివరాలు: మొత్తం మార్కులు 100. పరీక్ష సమయం 3 గంటలు. ఇందులో రెండు పేపర్లు ఉంటాయి. మొదటి పేపర్లో రెండు పార్ట్‌లు ఉంటాయి. మొదటి పార్ట్‌లో 20 మల్టిపుల్ చాయిస్ ప్రశ్నలు; రెండో పార్ట్‌లో 20 మల్టిపుల్ సెలెక్ట్ ప్రశ్నలు అడుగుతారు. సమాధానాలను ఓఎంఆర్ పత్రం మీద గుర్తించాలి. రెండో పేపర్ డిస్క్రిప్టివ్ టైప్‌లో ఉంటుంది. దీనికి 60 మార్కులు ప్రత్యేకించారు.

- **దరఖాస్తు ఫీజు:** ఒక కోర్సుకు రూ.2,000 (రిజర్వ్‌డ్ అభ్యర్థులకు రూ.600); రెండు కోర్సులకు రూ.3000(రిజర్వ్‌డ్ అభ్యర్థులకు రూ.900); మూడు కోర్సులకు రూ.4,000(రిజర్వ్‌డ్ అభ్యర్థులకు రూ.1200)
- **ఆన్‌లైన్ దరఖాస్తుకు చివరి తేదీ:** మార్చి 17
- **గ్రూప్-ఏ కోర్సులకు ఎగ్జామ్ తేదీ:** ఏప్రిల్ 6
- **గ్రూప్-బీ, గ్రూప్-సీ కోర్సులకు ఎగ్జామ్ తేదీ:** ఏప్రిల్ 7
- **తెలుగు రాష్ట్రాల అభ్యర్థులకు పరీక్ష కేంద్రం:** హైదరాబాద్
- **వెబ్‌సైట్:** ftii.ac.in, srfti.ac.in

ఐఐపీలో ప్యాకేజింగ్ డిప్లొమా

ముంబైలోని ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ప్యాకేజింగ్(ఐఐపీ)- డిప్లొమా ఇన్ ప్యాకేజింగ్ ప్రోగ్రామ్‌లో ప్రవేశానికి దరఖాస్తులు కోరుతోంది. దీనిని కరస్పాండెన్స్ విధానంలో నిర్వహిస్తారు. దీనికి ఏషియన్ ప్యాకేజింగ్ ఫెడరేషన్ గుర్తింపు ఉంది. ప్రోగ్రామ్ వ్యవధి 18 నెలలు(ఏడాదిన్నర). అడ్మిషన్ తీసుకొన్న వారికి ప్యాకేజింగ్ టెక్నాలజీకి సంబంధించిన కోర్సు మెటీరియల్‌తోపాటు మోడల్ ప్రశ్నల బుక్‌లెట్‌ను ఇస్తారు. హైదరాబాద్, అహ్మదాబాద్, ఢిల్లీ, చెన్నై, కోల్‌కతాల్లో ప్రాంతీయ కేంద్రాలు ఉన్నాయి.

అర్హత: గుర్తింపు పొందిన యూనివర్సిటీ నుంచి ఇంజనీరింగ్/టెక్నాలజీ/సైన్స్/కామర్స్/ఆర్ట్స్ విభాగాల్లో డిగ్రీ ఉత్తీర్ణులు; గుర్తింపు పొందిన బోర్డు నుంచి ఇంజనీరింగ్/టెక్నాలజీ విభాగాల్లో డిప్లొమా పూర్తిచేసినవారు దరఖాస్తు చేసుకోవచ్చు. అభ్యర్థులకు ప్రొడక్షన్, పర్చేజ్, మార్కెటింగ్, క్వాలిటీ కంట్రోల్ విభాగాల్లో కనీసం ఏడాది ఇండస్ట్రియల్ అనుభవం ఉండాలి. వయోపరిమితి నిబంధనలు లేవు.

- **ప్రోగ్రామ్ ఫీజు:** రూ.77,000
- **దరఖాస్తు ఫీజు:** రూ.250
- **దరఖాస్తుకు చివరి తేదీ:** ఫిబ్రవరి 29
- **వెబ్‌సైట్:** www.iip-in.com

'దిక్సూచి' వెబ్ పేజీలో..
సమాచారం కోసం ఈ క్యూఆర్ కోడ్ స్కాన్ చేయండి.
లేదా ఈ కింది యూఆర్ఎల్
https://ejyothy.com/9pbkJMrలో చదవండి.

ఐఐఎఫ్‌టీలో సర్టిఫికెట్ ప్రోగ్రామ్

న్యూఢిల్లీలోని ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఫారిన్ ట్రేడ్(ఐఐఎఫ్‌టీ)- ఆన్‌లైన్ సర్టిఫికెట్ ప్రోగ్రామ్ ఆన్ ఇంటర్నేషనల్ ట్రేడ్ లాజిస్టిక్స్ అండ్ కస్టమ్స్ రెగ్యులేషన్స్‌లో ప్రవేశానికి దరఖాస్తులు కోరుతోంది. ప్రోగ్రామ్ వ్యవధి రెండు నెలలు. ఇందులో 18 మాడ్యూల్స్ ఉంటాయి.

- **ప్రోగ్రామ్ ఫీజు:** రూ.35,400
- **ఆన్‌లైన్ దరఖాస్తుకు చివరి తేదీ:** మార్చి 6
- **వెబ్‌సైట్:** iift.ac.in

ఐఐఐటీ అలహాబాద్‌లో ఎంబీఏ

అలహాబాద్‌లోని ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ(ఐఐఐటీ)- ఎంబీఏ ప్రోగ్రామ్‌లో ప్రవేశానికి దరఖాస్తులు కోరుతోంది. ప్రోగ్రామ్ వ్యవధి రెండేళ్లు. సంస్థ నిర్వహించే మేనేజ్‌మెంట్ అడ్మిషన్ టెస్ట్(ఐమ్యాట్) లేదా జాతీయ పరీక్ష స్కోర్ ఆధారంగా స్క్రీనింగ్ చేసిన అభ్యర్థులకు పర్సనల్ ఇంటర్వ్యూలు నిర్వహించి అర్హులకు అడ్మిషన్స్ ఇస్తారు.

అర్హత: గుర్తింపు పొందిన కళాశాల నుంచి ద్వితీయ శ్రేణి మార్కులతో ఏదేని డిగ్రీ ఉత్తీర్ణులు అప్లయ్ చేసుకోవచ్చు .

- **ఫీజు:** జనరల్, ఓబీసీ అభ్యర్థులకు రూ.1200; దివ్యాంగులు, ఎస్సీ, ఎస్టీ అభ్యర్థులకు రూ.600
- **అడ్మిషన్ టెస్ట్ సెంటర్:** ఐఐఐటీ అలహాబాద్ క్యాంపస్
- **ఆన్‌లైన్ దరఖాస్తుకు చివరి తేదీ:** మే 10
- **వెబ్‌సైట్:** www.iiita.ac.in

సైన్యానికి సెల్యూట్ చేసేలా ఉంటుంది



వరుణ్‌తేజ్

'కొత్త కథ చూపించాలనే ప్యాషన్‌తో 'ఆపరేషన్ వాలెంటైన్' చిత్రాన్ని ప్రేక్షకుల ముందుకు తెస్తున్నాం. ఈ సినిమా చూశాక ప్రేక్షకులు గర్వంగా, గుండెల నిండా దేశభక్తితో మన సైనికులకు సెల్యూట్ చేస్తారు' అని హీరో వరుణ్‌తేజ్ అన్నారు. ఆయన హీరోగా శక్తి ప్రతాప్‌సింగ్ దర్శకత్వం వహించిన చిత్రం 'ఆపరేషన్ వాలెంటైన్'. మాజీ ప్రపంచ సుందరి మానుషి చిల్లర్ కథానాయిక. మార్చి 1న ఈ చిత్రం విడుదలవుతోంది. మంగళవారం ఈ చిత్రం తెలుగు, హిందీ ట్రైలర్స్‌ను రామ్‌చరణ్, సల్మాన్‌ఖాన్ ఆన్‌లైన్ ద్వారా విడుదల చేశారు. ఈ సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో వరుణ్‌తేజ్ మాట్లాడుతూ 'తెలుగులో ఇదే తొలి ఏరియల్ వార్ డ్రామా. ప్రేక్షకులను ఆద్యంతం ఉత్కంఠకు గురి చేసేలా, అబ్బురపరిచే సన్నివేశాలు ఇందులో చాలా ఉన్నాయి. కచ్చితంగా ఈ సినిమా మిమ్మల్ని అలరిస్తుంది' అన్నారు. మానుషి చిల్లర్ మాట్లాడుతూ 'ఆపరేషన్ వాలెంటైన్ నాకు చాలా స్పెషల్ మూవీ. షూటింగ్‌లో వరుణ్‌తేజ్ సహకారం మరువలేనిది. నా డ్రీమ్ రోల్‌ను చేశాను' అని తెలిపారు. సమష్టి కృషికి రూపం ఈ సినిమా, యాక్షన్ డ్రామా, ఫన్ ఎమోషన్స్ లాంటి అన్ని ఎలిమెంట్స్ ఈ చిత్రంలో ఉన్నాయి అని దర్శకుడు చెప్పారు. ఈ సినిమాలో కీలకమైన పాత్ర చేశాను, విజువల్స్ ఎక్స్‌ట్రార్డినరీగా ఉంటాయి అని నవదీప్ తెలిపారు.

వివి ఆనంద్‌తో అనిల్ సుంకర మరో చిత్రం



'ఊరు పేరు భైరవకోన' చిత్రంతో తాజాగా విజయం పొందిన దర్శకుడు విఐ ఆనంద్‌తో ఆ చిత్ర సమర్పకుడు, నిర్మాత అనిల్ సుంకర మరో సినిమా నిర్మించనున్నారు. ఆనంద్ పుట్టినరోజు సందర్భంగా ఆయనకు అభినందనలు తెలుపుతూ కొత్త చిత్రాన్ని అనౌన్స్ చేశారు అనిల్ సుంకర. 'విఐ ఆనంద్ సూపర్ నేచురల్ అడ్వెంచర్స్ చేయడంలో దిట్ట. కొత్త సినిమా కూడా కథ, సెటప్ పరంగా యూనిక్‌గా ఉంబోతోంది. ఇందులో హీరో, మిగిలిన వివరాలు త్వరలో ప్రకటిస్తాం' అన్నారు. ఈ చిత్రానికి మాటలు: అబ్బూరి రవి, సహ నిర్మాతలు: రాజేశ్ దండా, అజయ్ సుంకర, ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్: కిశోర్ గరికపాటి, నిర్మాతలు: అనిల్ సుంకర, రామబ్రహ్మం సుంకర.

కమెడియన్ కాదు కామిక్ యాక్టర్



హీరో రవితేజ, సుధీర్ కుమార్ కుర్రతో కలసి నిర్మించిన చిత్రం 'సుందరం మాస్టర్'. హర్ష చెముడు, దివ్య శ్రీపాద ప్రధాన పాత్రలు పోషించారు. కల్యాణ్ సంతోష్ దర్శకత్వం వహించిన ఈ చిత్రం ఈ నెల 23న విడుదలవుతోంది. చిత్రబృందం నిర్వహించిన ప్రీ రిలీజ్ ఈవెంట్‌కు ముఖ్య అతిథిగా హాజరైన సిద్ధు జొన్నలగడ్డ మాట్లాడుతూ "సుందరం మాస్టర్ ట్రైలర్ చాలా బావుంది. హర్షను కమెడియన్ అనడం నాకు నచ్చదు. ఆయనో కామిక్ యాక్టర్. ఆయన కామెడీ టైమింగ్ అద్భుతం. కొత్తవాళ్లను ప్రోత్సహిస్తున్న రవితేజకు అభినందనలు' అన్నారు. హర్ష మాట్లాడుతూ 'మా సినిమాకు చిరంజీవి గారు ఇచ్చిన మద్దతు మర్చిపోలేను. పదేళ్ల క్రితం ప్రేక్షకుల మధ్యలో ఉన్న నేను ఇప్పుడు ఇలా వేదికపై ఉన్నాను. మనం గట్టిగా అనుకుంటే ఏదైనా సాధించగలం' అన్నారు. ఈ సినిమా ఎంత పెద్ద హిట్ అవుతుందో తెలియదు కానీ మా అందరికీ గౌరవాన్ని తీసుకొస్తుంది అని దర్శకుడు చెప్పారు. హర్ష వల్లే మేం ఈ రోజు ఇక్కడ నిలబడగలిగాం, ఈ సినిమా అందరికీ నచ్చుతుందనే నమ్మకం ఉంది అని సుధీర్ కుమార్ తెలిపారు.

గుర్తింపు కోసం ఎంతటి నీచానికైనా దిగజారుతారా?

త్రిష అసహనం



తనపై అనుచిత వ్యాఖ్యలు చేసిన అన్నాడీఎంకే బహిష్కృత నేత ఏవీ రాజుపై హీరోయిన్ త్రిష మండిపడ్డారు. "గుర్తింపు కోసం ఎంతటి నీచానికైనా దిగజారిపోయే జీవితాలు కొందరివి... ఇలాంటి నీచమైన మనుషులను చూస్తుంటే చాలా అసహ్యంగా ఉంది. దీనిపై త్వరలోనే న్యాయపరంగా కఠిన చర్యలు కోరతాను" అంటూ ఆమె మంగళవారం తన ఎక్స్ ఖాతాలో పోస్ట్ చేశారు. ఇటీవల ఏవీ రాజు మీడియాతో మాట్లాడుతూ.. గతంలో ఓ ఎమ్మెల్యే హీరోయిన్ త్రిషకు డబ్బులిచ్చి కూవత్తూరు పంచాయతీ లోని ఓ రిసార్ట్‌కు తీసుకొచ్చారని, ఈ విషయం నటుడు, మాజీ ఎమ్మెల్యే కరుణాస్‌కు తెలుసని అన్నారు. ఈ వ్యాఖ్యలు కోలీవుడ్‌లో దుమారం రేపుతున్నాయి. ఎలాంటి ఆధారాలు లేకుండా త్రిషపై అసభ్యంగా మాట్లాడిన ఏవీ రాజును అరెస్టు చేయాలని నటుడు, దర్శకుడు చేరన్ డిమాండ్ చేశారు. ఇలాంటి వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. ఎలాంటి సాక్ష్యాధారాలు లేకుండా బహిరంగంగా సినీ పరిశ్రమలోని సభ్యులు కించపరిచేలా మాట్లాడుతున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఫెప్సీ అధ్యక్షుడు ఆర్‌కే సెల్వమణి, ప్రధాన కార్యదర్శి బీఎన్ స్వామినాథన్ సంయుక్తంగా విడుదల చేసిన ఒక పత్రికా ప్రకటనలో పేర్కొన్నారు. -చెన్నై (ఆంధ్రజ్యోతి)

సవాల్‌గా స్వీకరించా



పలు తెలుగు చిత్రాల్లో బాల నటుడిగా అలరించిన దీపక్ సరోజ్ ఇప్పుడు 'సిద్ధార్థ్‌రాయ్' చిత్రంతో హీరోగా వెండితెర ఎంట్రీ ఇవ్వబోతున్నారు. యశస్వీ దర్శకత్వంలో ప్రదీప్ పూడి, జయ అడపాక, సుధాకర్ బోయిన నిర్మించారు. ఈ నెల 23న ఈ చిత్రం విడుదలవుతోన్న సందర్భంగా దీపక్ సరోజ్ మీడియాతో ముచ్చటించారు.

- బాల నటుడిగా 'మిణుగురులు' చిత్రంతో నంది పురస్కారం అందుకున్నాను. చదువు పూర్తి అయ్యాక యశస్వీ నన్ను కలసి 'సిద్ధార్థ్ రాయ్' కథ చెప్పారు. కథా నేపథ్యం విని షాక్ అయ్యాను. అసలు ఇలాంటి పాత్ర నేను చేయగలనా అనుకున్నాను. కానీ మా డైరెక్టర్‌ను నమ్మి ముందుకెళ్లాం.
- నాది రొటీన్ హీరోయిజం ఉన్న పాత్ర కాదు. తను చాలా లాజికల్‌గా ఆలోచిస్తాడు. పెద్దగా దేనికీ స్పందించడు. కానీ కొన్ని సందర్భాల్లో చాలా ఎమోషనల్ అవుతాడు. సవాల్‌గా స్వీకరించి ఈ పాత్ర చేశాను.
- 'అర్జున్‌రెడ్డి', 'యానిమల్' చిత్రాలతో మా సినిమాకు పోలికలు లేవు. రెండు భిన్నమైన కథలు. గౌతమ బుద్ధుని తాత్వికత ప్రతిఫలించేలా ఉంటుంది కాబట్టి 'సిద్ధార్థ్‌రాయ్' అనే టైటిల్ పెట్టాం. హీరోగా మరో రెండు సినిమాలు చేస్తున్నాను.

మెప్పించే ముఖ్య గమనిక



విరాన్ ముత్తంశెట్టి, లావణ్య జంటగా నటించిన చిత్రం 'ముఖ్య గమనిక'. వేణు మురళీధర్ వి. దర్శకత్వంలో రాజశేఖర్, సాయికృష్ణ నిర్మించారు. ఈ నెల 23న విడుదలవుతోంది. ఈ సందర్భంగా చిత్రబృందం నిర్వహించిన ప్రీ రిలీజ్ ఈవెంట్‌కు ముఖ్య అతిథిగా హాజరైన హీరో విష్వక్‌సేన్ మాట్లాడుతూ 'కుటుంబ నేపథ్యాన్ని పక్కనపెట్టి తన కష్టంతో పైకి రావాలనుకుంటున్నాడు విరాన్. ఈ సినిమాతో ఆయన సక్సెస్ కొట్టాలి' అని ఆకాంక్షించారు. విరాన్ మాట్లాడుతూ 'ప్రేక్షకులకు నచ్చే అన్ని అంశాలు ఈ సినిమాలో ఉన్నాయి. అల్లు అర్జున్ నాకు అందించిన సహకారం మరువలేనిది' అన్నారు. వేణు మురళీధర్ మాట్లాడుతూ 'విరాన్, లావణ్య జంట ఈ సినిమాకు ప్రత్యేకాకర్షణ. కిరణ్ సంగీతం ప్రేక్షకులను అలరిస్తుంది' అని చెప్పారు.

ఉత్కంఠ పెంచి వినోదం పంచేలా



అర్జున్ కల్యాణ్, కుషిత్ కల్లపు హీరో హీరోయిన్లుగా రూపొందిన చిత్రం 'బాబు నంబర్ వన్ బుల్‌షిట్ గై'. లక్ష్మణవర్మ దర్శకత్వంలో దండు దిలీప్ కుమార్ రెడ్డి నిర్మించారు. మార్చి 8న ఈ చిత్రం విడుదలవుతోంది. ఈ సందర్భంగా చిత్రబృందం ట్రైలర్ విడుదల కార్యక్రమాన్ని నిర్వహించింది. ఈ సందర్భంగా అర్జున్ కల్యాణ్ మాట్లాడుతూ 'హీరోగా నన్ను మరో మెట్టు ఎక్కించే చిత్రమిది. థ్రిల్లర్, డ్రామా ఉన్న కథతో మూడు భాషల్లో తెరకెక్కించాం' అని తెలిపారు. 'దిలీప్‌గారు రాజీ పడకుండా సినిమాను నిర్మించారు. ఉత్కంఠ కలిగించడంతో పాటు వినోదం పంచేలా ఉంటుంది. నటీనటులు, టీమ్ అంతా చాలా కష్టపడి ఒక మంచి సినిమాను రూపొందించాం. మా సినిమాను ఆదరించాలి' అని దర్శకుడు ప్రేక్షకులను కోరారు. కుటుంబంతో కలసి చూసేలా ఈ సినిమా ఉంటుందని కుషిత చెప్పారు. దర్శకుడు సాయిరాజేశ్, నిర్మాత ఎస్కేఎన్, వివేక్ కూచిబొట్ల ముఖ్య అతిథులుగా పాల్గొని సినిమా ఘనవిజయం అందుకోవాలని ఆకాంక్షించారు.

'చిత్రజ్యోతి'లో మరిన్ని ఆసక్తికర కథనాల కోసం ఈ క్యూఆర్ కోడ్ స్కాన్ చేయండి. లేదా ఈ కింది యూఆర్ఎల్ https://ejyothy.com/kamTld7 లో చదవండి.



వెంకటపాలెం రైతు ధర్నా శిబిరంలో బిల్డ్ అమరావతి అంటూ నినాదాలు చేస్తున్న మహిళలు, రైతులు

అమరావతి రాజధానిపై జగన్‌కు కక్ష

● 1526వ రోజుకు రైతుల ఆందోళనలు

తుళ్ళూరు, ఫిబ్రవరి 20: రాజధాని అమరావతిని నాశనం చేయటమే సీఎం జగన్‌రెడ్డి ధ్యేయంగా పెట్టుకున్నాడని 33వేల ఎకరాలు త్యాగం చేసిన రైతులు ఆగ్రహం వ్యక్తం చేశారు. బిల్డ్ అమరావతి, జై అమరావతి అంటూ రైతులు, రైతు కూలీలు, మహిళలు చేస్తున్న ఆందోళనను మంగళవారం నాటికి 1526వ రోజుకు చేరుకున్నాయి. ఈ సందర్భంగా రైతు ధర్నా శిబిరాల నుంచి వారు మాట్లాడారు. మూడు ముక్కల ఆట తప్పితే సీఎం జగన్‌రెడ్డికి ఏమీ తెలియదన్నారు. సొంత బాబాయినే చంపేస్తే చర్యలు లేవన్నారు. అటువంటప్పుడు రాష్ట్ర ప్రజలను ఎలా కాపాడతారని ప్రశ్నించారు. నేరచరిత్ర ఉన్నవారు ప్రజలకు సేవ చేయరన్నారు. వైసీపీ నాయకులు అధికారాన్ని అడ్డం పెట్టుకొని అడ్డగోలుగా దాడులకు పాల్పడుతున్నారన్నారు. మీడియాపై దాడి చేయటం క్షమించరాని నేరమన్నారు. రాప్తాడులో ఆంధ్రజ్యోతి ఫొటోగ్రాఫర్‌పై దాడి చేయటం హేయమైన చర్య అని పేర్కొన్నారు. సీఎం జగన్‌రెడ్డి మూడు రాజధాలను తెరమీదకు తేవటంతో అందరూ అసహ్యించుకుంటున్నారని అన్నారు. అమరావతి వెలుగు కార్యక్రమం కొనసాగింది. దీపాలు వెలుగించి, బిల్డ్ అమరావతి అంటూ నినాదాలు చేశారు. రాజధాని 29 గ్రామాల్లో ఆందోళనలు కొనసాగాయి.

సహజ వనరుల సాధనకు కలిసి రావాలి

● డాక్టర్ కొల్లా రాజమోహన్



టీడీపీ నాయకులు కొమ్మారెడ్డి పట్టాభికి వినతిపత్రం అందజేస్తున్న కొల్లా రాజమోహన్

గుంటూరు(తూర్పు), ఫిబ్రవరి20: రాష్ట్ర ముగింట నుంచి సహజ వాయువు తరలిపోతోందని, న్యాయబద్ధమైన ధర కోసం రాష్ట్ర పాలకులు అడగడం లేదని, కేంద్రం కూడా పట్టించుకోవడం లేదని ఈ నేపథ్యంలో సహజ వనరుల సాధనకై ఐక్యంగా ఉద్యమించాలని కృష్ణా, గోదావరి బేసిన్ గ్యాస్ చమురు సాధన సమితి నాయకులు డాక్టర్ కొల్లా రాజమోహన్, పీవీ మల్లిఖార్జునరావు, అవధానుల హరి అన్నారు. ఈ మేరకు విజయవాడలో టీడీపీ సీనియర్ నాయకులు కొమ్మారెడ్డి పట్టాభి, సీపీఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావులకు వినతిపత్రాలను అందజేశారు. అనంతరం కొల్లా రాజమోహన్ మాట్లాడుతూ 1983లో కృష్ణా-గోదావరి బేసిక్ ఏర్పాటైనప్పటి నుంచి ఇంతవరకు రాష్ట్ర సంపద రూ.60లక్షల కోట్లు తరలిపోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు సహజవనరులు అదే రాష్ట్రానికి చెందుతుందని మోదీ చెప్పి, ప్రధాని అయిన తరువాత సహజవనరులు కార్పొరేట్ సంస్థలకు అప్పజెప్పి, కనీసం రాష్ట్రాలకు రావాల్సిన వాటాలు కూడా ఇవ్వకుండా వేధిస్తున్నారన్నారు. సహజ వనురుల లభ్యత, రాష్ట్రానికే కూర్చే సంపదపై యువత, విద్యావంతులకు సమావేశాలు నిర్వహించి చైతన్యం చేయడానికి ప్రతి ఒక్కరూ కలిసి రావాలని కోరారు.

ఇసుక తవ్వకాలకు అనుమతులేవీ?

● అడ్డుకున్న శ్రావణ్ కుమార్, టీడీపీ శ్రేణులు



రాయపూడి రీచ్‌లో ఇసుక తవ్వకాలపై సీఐతో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే తెనాలి శ్రావణ్ కుమార్



ఇసుక తీత పనులు అడ్డుకోవటంతో రీచ్ నుంచి బయటకు వస్తున్న లారీలు

తుళ్లూరు, ఫిబ్రవరి 20: మండలంలోని రాయపూడి రీచ్‌లో ఇసుక అక్రమ తవ్వకాలను తాడికొండ మాజీ ఎమ్మెల్యే, టీడీపీ గుంటూరు జిల్లా అధ్యక్షుడు తెనాలి శ్రావణ్‌కుమార్ మంగళవారం అడ్డుకున్నారు. జీసీకేసీ సంస్థ గత నాలుగు రోజుల నుంచి రాయపూడి రీచ్‌లో ఇసుక తవ్వకాలను చేపట్టింది. టన్నుకు రూ.550 చొప్పున వసూలు చేస్తోంది. బోట్ మెన్ సొసైటీకి నీటిలో నుండి ఇసుకను తీసే పనులను కలెక్టర్ అప్పజెప్పినట్టు అనుమతి పత్రాలను నిర్వాహకులు చూపారు. అయితే ఇరిగేషన్ డిపార్ట్‌మెంట్ అనుమతి పత్రాలు లేకుండా ఇసుక తీయటంతో శ్రావణ్‌కుమార్ ఆధ్వర్యంలో టీడీపీ శ్రేణులు ఇసుక తీత పనులు అడ్డుకున్నారు. అనుమతులు లేకండా ఇసుక తీయటం నేరమని పేర్కొన్నారు. రాయపూడి రీచ్‌లో ఇసుక తీయటం నిషేధమని గతంలో నేషనల్ గ్రీన్‌ట్రిబ్యునల్ పేర్కొందని, ప్రభుత్వానికి జరిమానా కూడా విధించిందన్నారు. అటువంటప్పుడు ఎలా తీస్తారని ప్రశ్నించారు. రీచ్‌లో ఉన్న వాహనాలను పొక్లెయిన్‌లను బయటకు పంపించారు. కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర కార్యదర్శి దామినేని శ్రీనివాసరావు, మండల అధ్యక్షుడు ధనేకుల వెంకటబ్బారావు, బోరుపాలెం రాయపూడి గ్రామాల టీడీపీ అధ్యక్షులు కట్టా నరసింహారావు, మూల్పూరి శ్రీనివాసరావు, నాయకులు కొమ్మినేని కోటేశ్వరావు, జమ్ముల అనిల్, దళిత నాయకులు డేవిడ్, చిలకా బసవయ్య, వివిధ గ్రామాల టీడీపీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

కృష్ణమ్మను తోడేస్తున్నారు..!

● తంగెడ కృష్ణానది నుంచి ఇసుక అక్రమ తరలింపు

● గ్రామంలో ఎమ్మెల్యే కాసు వుండగానే అక్రమాలకు శ్రీకారం



తంగెడ సమీపంలోని కృష్ణానది నుంచి ఇసుకను తరలిస్తున్న ట్రాక్టర్లు

దాచేపల్లి, ఫిబ్రవరి 20: దీపం వుండగానే నాలుగు రాళ్ల వెనకేసుకోమన్న సామెతను కొందరు వైసీపీ నేతలు తూచ తప్పకుండా పాటిస్తున్నారు. మరో నెలలో ఎన్నికలు వున్నా ఇప్పటిదాకా జేబులో డబ్బులు ఖర్చుచేశామే తప్ప మాకు పైసా కూడా లాభం లేదనే ఆవేదన మంగళవారం వైసీపీ నేతలు స్థానిక ముఖ్యనేత ఎదుట అసంతృప్తి వ్యక్తం చేశారు. దాచేపల్లి మండలం, తంగెడ గ్రామంలో పలు అభివృద్ధి కార్యక్రమాలు ప్రారంభించేందుకు మంగళవారం స్థానిక ఎమ్మెల్యే మహేష్‌రెడ్డి హాజరయ్యారు. గ్రామస్థాయిలో వున్న చిన్న చిన్న విభేదాలను సర్దుబాటు చేసే సమయంలో కొందరు నేతలు ఐదేళ్ల గడుస్తున్నా తమకు ఎటువంటి ఆదాయం లేదని, ఇక ఎన్నికల్లో ఎలా పనిచేయాలని ముఖ్యనేతకు చెప్పడంతో సరే జరిగిందేమిటో జరిగింది.. అంటూ భరోసా ఇచ్చినట్లు సమాచారం. ఆ తరువాత కొద్దిసేపటికే కొందరు నేతలు ట్రాక్టర్లతో గ్రామ సమీపంలో వున్న కృష్ణానదిలోకి ప్రవేశించి ఇసుకను అక్రమంగా తరలించారు. కొన్ని ట్రక్కులు బయటకు వెళ్లిన తరువాత సమాచారం అందుకున్న అటవీశాఖ అధికారులు అక్కడికి చేరుకున్నారు. అటవీ భూభాగం నుంచి రవాణాను అడ్డుకునేందుకు అటవీశాఖ అధికారులు అక్కడకు చేరుకోవడంతో ఇసుక అక్రమ తరలింపును నేతలు నిలిపివేశారు. దీంతో గ్రామస్తులు అటవీ, మైనింగ్ శాఖల అధికారులకు సమాచారం ఇచ్చి అక్రమ ఇసుక తరలింపును నిలిపివేయడంతో వైసీపీ నేతలు ఏమి చెయ్యాలో అర్థంకాక ప్రస్తుతానికి ఇసుక తరలింపును నిలిపివేశారు. మొన్న పిల్లుట్ల పెద్దచెరువులోను అక్రమ మట్టి తోలకాన్ని గ్రామస్తులు అడ్డుకోవడంతో అక్రమార్కులు వెనుదిరిగారు.

వలంటీర్‌కు వైసీపీ కండువా కప్పేశారు..!



వలంటీర్ గుర్రం తిరుమలరావుకు (వృత్తంలోని వ్యక్తి) వైసీపీ కండువా కప్పుతున్న ఎంపీలు విజయసాయి, మోపిదేవి

రేపల్లె, ఫిబ్రవరి 20(ఆంధ్రజ్యోతి): ఇన్నిరోజులు సేవముసుగులో వైసీపీకి పని చేస్తున్న కొంతమంది వలంటీర్లు ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో ఆ ముసుగు కూడా తొలగించి పూర్తిస్థాయి వైసీపీ కార్యకర్తలుగా మారిపోవడానికి సిద్ధపడ్డట్లు కనబడుతోంది. రేపల్లె నియోజకవర్గ పరిధిలోని నిజాంపట్నం మండలానికి చెందిన కొంతమంది నేతలు, కార్యకర్తలు ఎంపీ విజయసాయిరెడ్డి సమక్షంలో మంగళగిరిలోని వైసీపీ కేంద్ర కార్యాలయంలో మంగళవారం పార్టీకండువా కప్పుకున్నారు. నిజాంపట్నం మండల పరిధిలోని బొర్రావారిపాలెం గ్రామంలో రెండోవార్డు వలంటీర్‌గా విధులు నిర్వహిస్తున్న తిరుమలబాబుకి కూడా పనిలోపనిగా ఎంపీలు విజయసాయిరెడ్డి, మోపిదేవీలు వైసీపీ కండువా కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించేశారు. సదరు వ్యక్తి వలంటీర్ విధుల నుంచి తప్పుకున్నట్లు ప్రకటించిన దాఖలాలు లేవు. దీంతో ఇక మీదట వైసీపీ వలంటీర్‌గా పూర్తిస్థాయిలో సేవలందించడానికి సిద్ధమయ్యారన్న మాట.

వలంటీర్లే తన సైన్యమంటూ...

ఇటీవల వలంటీర్లకు పురస్కారాల కార్యక్రమలో వలంటీర్లే తన సైన్యమంటూ సీఎం జగన్ బహిరంగం గానే ప్రకటించారు. మరోవైపు వలంటీర్లు ఓటర్లను ప్రభావితం చేస్తున్నారంటూ వారిని ఎన్నికల విధులకు దూరంగా ఉంచడంతోపాటు ఎన్నికల ఘట్టం ముగిసేవరకు ప్రభుత్వ పథకాలలో వారి పాత్రను పరిమితం చేయాలనే డిమాండ్‌ను టీడీపీ చేస్తోంది. ఈ నేపథ్యంలో వలంటీర్‌కు ఏకంగా వైసీపీ కండువా కప్పి పార్టీలోకి తీసుకోవడంతో తెలుగుదేశం మండిపడుతోంది.

ఇక మిగిలింది ఎన్నికల సేవేనా...

ప్రభుత్వ పథకాలు అందించే విషయంలో ప్రజలకు సేవచేయడానికే వలంటీర్లు ఉంటారని పలు వేదికల మీద ప్రభుత్వం చెప్పింది. కానీ ప్రస్తుతం జరుగుతున్న పరిణామాలు చూస్తుంటే వారితో పూర్తి స్థాయి లో ఎన్నికల సేవ చేయించుకోవడానికి వైసీపీ సిద్ధపడినట్లే కనబడుతోంది. ఈ క్రమంలో అవసరమైతే ప్రత్యక్షంగా వైసీపీ జెండా పట్టుకుని మరీ పనిచేసేలా వలంటీర్ల సైన్యాన్ని సన్నద్ధం చేస్తున్నారనే విమర్శను టీడీపీ నేతలు చేస్తున్నారు. వలంటీర్ల కదలికలపై నిఘా పెట్టడంతో పాటు ఆ ముసుగులో పార్టీ సేవచేస్తున్న కొంతమందిని విధుల్లో నుంచి తొలగించేలా ఈసీ ఆదేశాలివ్వాలనే డిమాండ్‌ను తెలుగుదేశం చేస్తోంది.



మాట్లాడుతున్న మాజీ మంత్రి నక్కా ఆనందబాబు


జగనే అసమర్థ పాలనతో రాష్ట్రం ఒట్టిపోయింది

● మాజీ మంత్రి నక్కా ఆనందబాబు

చుండూరు, ఫిబ్రవరి 20: జగన్ అసమర్థ పాలనతో రాష్ట్రం ఒట్టిపోయింది, ఎప్పుడో ఒకసారి బటన్ నొక్కడం తప్ప అభివృద్ధి ఛాయలు రాష్ట్రంలో కనిపించడం లేదని మాజీమంత్రి నక్కా ఆనందబాబు పేర్కొన్నారు. మంగళవారం రాత్రి మోదుకూరులో జనసేన పార్టీ కార్యాలయాన్ని జిల్లా జనసేన పార్టీ అధ్యక్షుడు గాదె వెంకటేశ్వరరావుతో కలసి ఆయన ప్రారంభించారు. అనంతరం జరిగిన బహిరంగ సభలో ఆనందబాబు మాట్లాడుతూ గత ఎన్నికల్లో జగన్ మోసపూరిత మాటలు నమ్మి రాష్ట్ర ప్రజలు ఓటు వేసి గెలిపిస్తే రాష్ట్రాన్ని నిలువునా దోపిడి చేశారన్నారు. రానున్న ఎన్నికల్లో టీడీపీ, జనసేన ఉమ్మడి అభ్యర్థులను గెలిపించుకుని సైకో పాలనకు ముగింపు పలకాలని ఆనందబాబు కోరారు.గాదె వెంకటేశ్వరరావు మాట్లాడుతూ జగన్ ఐదేళ్ల పాలనలో ప్రజలకు కష్టాలు, కన్నీరే మిగిల్చాడు. రానున్న ఎన్నికల్లో జనసేన, టీడీపీ ఉమ్మడి ప్రభుత్వం ఏర్పడుతుందని, ప్రజలకు మంచి రోజులు వస్తాయని తెలిపారు. జనసేన పార్టీ వేమూరు నియోజకవర్గ సమన్వయకర్త ఊసా రాజేష్ మాట్లాడుతూ నియోజకవర్గంలో ఆనందన్న గెలుపు కోసం ప్రతి కార్యకర్త తమ వంతు కృషి చేయాలని తెలిపారు. కాపు నాయకుడు ఉగ్గిరాల సీతారామయ్య, పోకల శ్రీనివాసరావు, జనసేన పార్టీ మండలాధ్యక్షులు అమ్మిశెట్టి శ్రీరామమూర్తి, జొన్నకూటి సాంబశివరావు, టీడీపీ బాపట్ల పార్లమెంటరీ కమిటీ ఉపాధ్యక్షుడు తమ్మా శివారెడ్డి, ఆళ్ళ సుబ్బారెడ్డి, బాలకోటిరెడ్డి, గూడేటి ఎల్లారెడ్డి, కుర్రి వెంకటరెడ్డి, దేవిరెడ్డి నాగేశ్వరరావు, కొల్లి శ్రీనివాసరెడ్డి, కేలం శ్రీనివాసరావు, శరత్‌చంద్ర, పోకల గోపి, విష్ణుమొలకల శ్రీనివాసరావు, ఆళ్ళ హరి, తదితరులు పాల్గొన్నారు.

పార్టీ వీడిన వారితో జగన్ బతిమిలాట

● మాజీ మంత్రి ప్రత్తిపాటి పుల్లారావు



చిలకలూరిపేట అర్బన్, ఫిబ్రవరి 20: పార్టీ వదిలిపోయిన వారిని బతిమాలి వెనక్కితెచ్చుకొనే దయనీయ స్థితికి వైసీపీ ముఖ్యమంత్రి జగన్ చేరారని మాజీ మంత్రి, టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ప్రత్తిపాటి పుల్లారావు ఓ ప్రకటనలో ఎద్దేవా చేశారు. రెండునెలల క్రితం వైసీపీకి గుడ్‌బై చెప్పిన మంగళగిరి ఎమ్మెల్యే ఆళ్లను బతిమాలి తిరిగి తెచ్చుకోవటమే అందుకు నిదర్శనం అన్నారు. ఎన్ని తిప్పలుపడినా మంగళగిరిలో లోకేశ్ విజయాన్ని, రాష్ట్రంలో తెలుగుదేశం, జనసేన కూటమి ప్రభంజనాన్ని అడ్డుకోవటం జగన్ తరం కాదన్నారు. అదే సమయంలో జగన్‌తో చేతులు కలిపి అమరావతి విధ్వంసంలో పావుగా పని చేసిన కరకట్ట కమల్‌హాసన్ వేషాలను కూడా ప్రజలంతా గమనిస్తున్నారన్నారు. జగన్ ప్రభుత్వ అవినీతిని బయటపెడతానని, కోర్టుల్లో కేసులు వేస్తానని చెప్పిన వ్యక్తి ఇప్పుడు మళ్ళీ లోకేశ్‌ను ఓడిస్తా, వైసీపీని గెలిపిస్తా అంటుంటే చూస్తున్న జనం నవ్వుకుంటున్నారని ప్రత్తిపాటి చురకలు వేశారు. టీడీపీ, జనసేన పొత్తులో ఇప్పటికీ చిచ్చు పెట్టడానికి వైసీపీ ప్రయత్నం చేస్తోందన్నారు.

జిల్లాస్థాయి అంపైర్లు, స్కోరర్ల ఎంపికలు

గుంటూరు(తూర్పు), ఫిబ్రవరి20: ఉమ్మడి జిల్లాలో నిర్వహించే క్రికెట్ టోర్నమెంట్‌ల కొరకు అంపైర్లు, స్కోరర్లకు ఈ నెల చివరివారంలో ఎంపికలు నిర్వహిస్తున్నట్టు జిల్లా క్రికెట్ అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు ఎంఎస్‌పీవీ రమణ మూర్తి, డి.రమేష్‌కుమార్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. అభ్యర్థులు పద వ తరగతి ఉత్తీర్ణులై, 18-35 మధ్య వయస్సు కలిగిన పురుషులు, మహిళలు అర్హులని పేర్కొన్నారు. ఎంపికైన అభ్యర్థులు రాష్ట్రస్థాయి పోటీల్లో నిర్వహించే అర్హత పరీక్షలకు పంపుతామని పేర్కొన్నారు. ఆసక్తి గల్గిన అభ్యర్థులు సంఘ కార్యాలయంలో ఈనెల 25వ తేదీ లోపు తమ పేర్లను నమోదు చేసుకోవాలని, ఇతర వివరాలకు 97042 53968 అనే నెంబరును సంప్రదించాలని సూచించారు.

వైసీపీ పాలనలో పత్రికా స్వేచ్ఛ లేదు

గుంటూరు, ఫిబ్రవరి 20: వైసీపీ పాలనలో పత్రికా స్వేచ్ఛ లేకుండా పత్రిక కార్యాలయాలపై దాడులు జరగటం దుర్మార్గమైన చర్య అని టీడీపీ రాష్ట్ర ఎస్టీ సెల్ అధ్యక్షుడు ఎం ధారూనాయక్ అన్నారు. మొన్న అనంతపురం జిల్లాలో ఆంధ్రజ్యోతి ఫొటోగ్రాఫర్‌పై దాడిచేయడం వైసీపీ అరాచకానికి నిదర్శనం అన్నారు. ఆ ఘటన జరిగిన గంటల వ్యవధిలోనే కర్నూలులో ఈనాడు కార్యాలయంపై పాణ్యం ఎమ్మెల్యే అనుచరులు దాడిచేయడం దుర్మార్గమైన చర్య అన్నారు. ఈ ఘటనలు ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేసేలా ఉన్నాయన్నారు. వైసీపీ ప్రభుత్వం పత్రికాస్వేచ్ఛకు భంగం కలిగిస్తూ వాళ్లకి రక్షణలేకుండా చేస్తోందన్నారు. ప్రభుత్వ తప్పులను ఎత్తి చూపితే నిజాయితీగా పనిచేసే పత్రికలపై వైకాపా రౌడీలు ఇలా దౌర్జన్యాలు చేయటం ప్రజాస్వామ్యాన్ని ఖూనీచేయడమేనన్నారు. కర్నూల్‌లో ఈనాడు కార్యాలయంపై వైకాపా గుండాలు దాడిచేస్తుంటే పోలీసులు ప్రేక్షకపాత్ర పోషించడం దారుణం అన్నారు. ప్రభుత్వ వైఫల్యాలని ప్రశ్నిస్తే దాడులు చేస్తారా..? సైకో జగన్ పత్రికా రంగానికి క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. బాధితులను ఆదుకోవాలని, ఈ రెండు ఘటనల్లో పాల్గొన్నవారిపై క్రిమినల్ కేసులు పెట్టాలన్నారు. వైసీపీ ప్రభుత్వంలో ఒక ఎజెండా పెట్టుకుని పత్రికలను అణిచివేయాలని చూస్తున్నా రన్నారు. రానున్న ఎన్నికల్లో ఈ సైకో జగన్‌కి ప్రజలే బుద్ధి చెబుతారన్నారు. గల్లీ నుంచి ఢిల్లీ దాకా ఈ ప్రభుత్వం చేస్తున్న దుర్మార్గాలను ప్రజలు చూస్తున్నారన్నారు. రాష్ట్రంలో ఎమర్జెన్సీ పరిస్థితులు నెలకొన్నాయన్నారు. తక్షణం కేంద్రం జోక్యం చేసుకుని రాష్ట్రపతి పాలన విధించాలని, అలాగే రానున్న ఎన్నికలను కేంద్ర బలగాల నేతృత్వంలో నిర్వహించాలన్నారు.

మాకు రక్షణ కల్పించండి

● మా భర్తలపై హత్యాయత్నం కేసులు ఎత్తివేయాలి

● మంచికల్లు గ్రామ టీడీపీ మహిళలు వేడుకోలు



మాట్లాడుతున్న మంచికల్లు గ్రామ టీడీపీ మహిళా నేతలు

రెంటచింతల, ఫిబ్రవరి 20: తమ భర్తలపై హత్యాయత్నం కేసులు నమోదు చేసి వేధిస్తున్నారని మంచికల్లు గ్రామం టీడీపీకి చెందిన మహిళలు వాపోయారు. రాత్రి సమయంలో ఫోన్ చేసి దూషిస్తున్నారని, పొలానికి వెళ్లకుండా భయభ్రాంతులకు గురి చేస్తున్నారని మద్దిగపు పిచ్చిరెడ్డి భార్య రాజేశ్వరి ఆవేదన వ్యక్తం చేశారు. మంగళవారం సాయంత్రం రెంటచింతల పోలీసు స్టేషన్ సమీపంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ ఇప్పటికి ఎన్నో సార్లు కేసులు నమోదు చేయడంతో ఇళ్ళొదిలి ఎక్కడో తల దాచుకుంటున్నారని, ఆర్థికంగా నష్టపోయామని అయినా అధికార పార్టీ వారికి కడుపు మంట చల్లారలేదన్నారు. ఈనెల 18న బాబు ష్యూరిటీ భవిష్యత్ గ్యారంటీ పోస్టర్లను గృహాలకు అంటిస్తున్న సమయంలో రజక వర్గానికి చెందిన అక్కినపల్లి వాసుపై దాడి చేసి చావబాదారన్నారు. ఆ తరువాత మమ్మల్ని ఏకవచనంతో తిట్టడంతో జరిగిన గొడవలో ఈశ్వరరెడ్డికి స్వల్ప గాయలైతే టీడీపీకి చెందిన 9 మందిపై హత్యాయత్నం కింద కేసు నమోదు చేశారని ఇదేం న్యాయమంటూ ప్రశ్నించారు. పోలీసులు అధికారపక్షానికి కొమ్ముకాసి మాపై అక్రమ కేసులు బనాయిస్తే ఆత్మహత్యే శరణ్యమని వాపోయారు. విలేకరుల సమావేశంలో గోగుల నాగలక్ష్మి, పల్లెర్ల సునీత, గోగుల వెంకమ్మ, కృష్ణవేణి, కవిత తదితరులున్నారు.

ఎంపీ శ్రీకృష్ణదేవరాయలుపై వైసీపీ ఫేక్‌బ్యాచ్ దుష్ప్రచారం

● సీఎం అపాయింట్‌మెంట్ కోసం ఎదురుచూపు అంటూ బ్రేకింగ్‌లు

● తానెవరి అపాయింట్‌మెంట్ అడగలేదని తీవ్రంగా ఖండించిన ఎంపీ

గుంటూరు, ఫిబ్రవరి 20(ఆంధ్రజ్యోతి): సామాజిక మాధ్యమాల్లో ఫేక్ పోస్టింగ్‌లు పెడుతూ వైసీపీ మైండ్‌గేమ్‌కు తెర లేపింది. సీఎం జగన్, ఆ పార్టీ అధిష్టానం వైఖరి నచ్చక ఎవరైతే రాజీనామా చేసి వెళ్లిపోయారో వారిని ఏదో ఒక విధంగా తిరిగి పార్టీలోకి రప్పించేందుకు అడ్డదారులు తొక్కుతోంది. మంగళగిరి ఎమ్మెల్యే ఆళ్ల రామకృష్ణారెడ్డి తిరిగి వైసీపీలో చేరిపోవడంతో మిగతా వారిపై ఫేక్ పోస్టింగ్‌లతో బాణాలు సంధిస్తోంది. తాజాగా మంగళవారం నరసరావుపేట ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు లక్ష్యంగా ఒక సామాజిక మాధ్యమంలో బ్రేకింగ్ పెట్టింది. ఇటీవలే ఎంపీ, వైసీపీకి రాజీనామా చేసిన శ్రీకృష్ణదేవరాయలు తిరిగి వైసీపీతో బంధం ఏర్పరుచుకొనేందుకు ప్రయత్నిస్తున్నారని, అలానే సీఎం జగన్ కింద గుంటూరు పార్లమెంట్ సెగ్మెంట్ నుంచి పనిచేసేందుకు నిర్ణయించుకొన్నారని పోస్టింగ్ పెట్టారు. దానికి సీఎం అపాయింట్‌మెంట్ కోసం నిరీక్షణ అంటూ హ్యాష్‌ట్యాగ్ చేశారు. అలానే శ్రీకృష్ణదేవరాయలు తండ్రి లావు రత్తయ్యతో వైసీపీ ఎంపీ విజయసాయిరెడ్డి టచ్‌లోకి వెళ్లారు. గుంటూరు పార్లమెంట్ సీటు పైన చర్చ జరుగుతుందని పోస్టింగ్ పెట్టారు. ఈ పోస్టింగ్‌లు చూసి ఎంపీ శ్రీకృష్ణదేవరాయలు ఒకింత విస్మయానికి గురయ్యారు. ఆయన ఎక్స్ వేదికగా వైసీపీ ఫేక్ పోస్టింగ్‌లకు గట్టి సమాధానం ఇచ్చారు. తాను ఎవరి అపాయింట్‌మెంట్ కోసం అడగడం, విజ్ఞప్తి, ఎదురుచూడటం లేదని స్పష్టం చేశారు. ఇలాంటి ఫేక్‌న్యూస్‌ల వలలో పడొద్దని తన అభిమానులకు విజ్ఞప్తి చేశారు.

మార్చి 9న దివ్యాంగుల గర్జన

● ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ



మాట్లాడుతున్న మందకృష్ణ మాదిగ, పాల్గొన ఎమ్మార్పీఎస్ నాయకులు

గుంటూరు(తూర్పు), ఫిబ్రవరి 20: హక్కుల సాధనకై మార్చి 9న 'చలో అమరావతి వికలాంగుల గర్జన' నిర్వహిస్తున్నట్టు ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ చెప్పారు. మంగళవారం జేకేసీ కళాశాల రోడ్డులోని ఓ కళ్యాణ మండపంలో ఎమ్మార్పీఎస్ అనుబంధమైన వికలాంగుల హక్కుల పోరాట సమితి ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ దివ్యాంగుల సమస్యలపై రూపొందించిన 32 డిమాండ్లను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లాలని ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్టు వివరించారు. వికలాంగుల పట్ల జగన్ సర్కార్ నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని మండిపడ్డారు. తెలంగాణాలో పెన్షన్ పెంచితే తప్ప మన రాష్ట్రంలో పెన్షన్ పెంచడం లేదని విమర్శించారు. వివాహ ప్రోత్సహకంలో పదో తరగతి ఉత్తీర్ణత ఉండాలనే నిబంధన ఎత్తివేయాలన్నారు. రాష్ట్రంలో ప్రధాన రాజకీయ పార్టీలు వారి మ్యానిఫేస్టోలో వికలాంగులకు రాజకీయ ప్రాధాన్యం కల్పించాలని డిమాండ్ చేశారు. వికలాంగులు రోడ్లుపైకి రాకముందే సమస్యలను పరిష్కరించాలన్నారు. సమావేశంలో వికలాంగుల హక్కుల పోరాట సమితి నాయకులు చిన్న సుబ్బయ్య యాదవ్, అందె రాంబాబు, రమేష్, గంటేడి సుజాత, మల్లేశ్వరీ, గాలి మట్టి కిరణ్, పాపిరెడ్డి, శైలజ, మాధవి, రమణయ్య, ఆదిశేషు తదితరులు పాల్గొన్నారు.

నిషేధిత సిగిరెట్లు స్వాధీనం

చేబ్రోలు, ఫిబ్రవరి20: చేబ్రోలులో మంగళవారం విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు అనుమతిలేని సిగిరెట్లను స్వాధీనం చేసుకున్నారు. గుంటూరు విజిలెన్స్ ఎస్పీ కె.ఈశ్వరరావు పర్యవేక్షణలో రెవెన్యూ, పోలీసు విజిలెన్స్ ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు సోదాలు నిర్వహించారు. వెంకటేశ్వరరావు కిరాణా షాపులో హానికరమైన 1290 ప్యాకెట్లలో రూ.1,14,500 లక్షల విలువైన సిగిరెట్లను స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేసినట్లు తెలిపారు. ఈ తనిఖీల్లో విజిలెన్స్ ఇన్‌స్పెక్టర్ ఎ.శ్రీహరిరావు, అధికారులు పాల్గొన్నారు.

నేడు జర్నలిస్టుల నిరసన ర్యాలీ, మానవహారం

గుంటూరు, ఫిబ్రవరి 20 (ఆంధ్రజ్యోతి): ఆంధ్రజ్యోతి అనంతపురం ఫొటో జర్నలిస్టు కృష్ణపై వైసీపీ మూకలు చేసిన దాడికి నిరసనగా బుధవారం గుంటూరులో జర్నలిస్టులు నిరసన కార్యక్రమాన్ని నిర్వహించాలని నిర్ణయించారు. ఏపీయూడబ్ల్యూజే గుంటూరు జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జర్నలిస్టులు ప్రతిపక్ష పార్టీలు, ప్రజాసంఘాల నాయకులతో కలిసి ఉదయం 10 గంటలకు నగరపాలకసంస్థ ప్రధాన కార్యాలయం వద్ద ఉన్న మహాత్మాగాంధీ విగ్రహం వద్ద మానవహారం నిర్వహిస్తారు. అనంతరం ర్యాలీగా జిల్లా ఎస్పీ కార్యాలయానికి చేరుకొని వినతిపత్రం సమర్పిస్తారని ఏపీయూడబ్ల్యూజే జిల్లా నేత మీరా మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు.

పురుగు మందు షాపులో విజిలెన్స్ తనిఖీలు

● రూ.1.47 లక్షల విలువైన పురుగు మందులు స్వాధీనం

అచ్చంపేట, ఫిబ్రవరి 20: మండల కేంద్రమైన అచ్చంపేటలోని శ్రీ వెంకటేశ్వర ట్రేడర్స్ నందు అక్రమంగా నిల్వ ఉంచిన పురుగు మందులను విజిలెన్స్ అధికారులు మంగళవారం స్వాధీనం చేసుకొని సీజ్ చేశారు. గుంటూరు రీజనల్ విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఎస్పీ కె.ఈశ్వరరావు పర్యవేక్షణలో పురుగు మందు షాపులో తనిఖీలు నిర్వహించారు. ఎటువంటి అనుమతులు కాని, బిల్లులు కాని లేకుండా నిల్వ ఉంచిన 51 లీటర్ల పురుగు మందును, 15 లీటర్ల పెస్టిసైడ్‌ను స్వాధీనం చేసుకున్నారు. వీటివిలువ రూ.1,47,111 ఉంటుందన్నారు. విజిలెన్స్ ఎన్‌ఫోర్స్‌మెంట్ అగ్రికల్చర్ అధికారి కె.రమణ కుమార్, సబ్ ఇన్‌స్పెక్టర్ ఏ రామచంద్రయ్య, వ్యవసాయ అధికారి పరమేశ్వరరావు, విజిలెన్స్ సిబ్బంది పాల్గొన్నారు.

గుంటూరు మిర్చియార్డులో ధరలు ఇలా...

గుంటూరు, ఫిబ్రవరి 20(ఆంధ్రజ్యోతి): మిర్చియార్డుకు మంగళవారం 1,50,758 టిక్కీల మిర్చివిక్రయానికి రాగా అందులో 1,41,015 అమ్మకం జరిగినట్లు గుంటూరు వ్యవసాయ మార్కెట్‌కమిటీ జాయింట్ డైరెక్టర్ కె.శ్రీనివాసరావు తెలిపారు. ఇంకా యార్డులో 1,05,655 టిక్కీలు నిల్వ ఉన్నట్లు పేర్కొన్నారు. వివిధ రకాల మిరపకాయలకు ధరలు ఇలా నమోదయ్యాయి.

వెరైటీ	కనిష్ఠధర	గరిష్ఠధర	వెరైటీ	కనిష్ఠధర	గరిష్ఠధర
నాన్ ఏసీ కామన్ వెరైటీ			సూపర్ 10	9600	18000
334	9000	20200	నాన్ ఏసీ స్పెషల్ వెరైటీ		
నెంబరు. 5	13500	18000	తేజ	8000	21000
273	13000	17000	బ్యాడిగి	10500	20000
341	10000	21000	దేవనూరుడీలక్స్	11000	21000
4884	14500	18000	తెల్లకాయలు	5000	12000

నెక్ సూచించిన కోడిగుడ్ల ధర

● విజయవాడ జోన్ ప్లాస్టిక్ ట్రేలో సరఫరా చేసే ఫారం గేటు గుడ్డు ధర రూ.5.25 ● నెక్ విజయవాడ ఆఫీస్ ఫోన్: 74165 82559

బ్రాయిలర్ ధరలు

అమరావతి పౌల్ట్రీ ఫార్మర్స్ & ట్రేడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్

బ్రాయిలర్ బర్డ్	150, 159,170
చికెన్ విత్ స్కిన్	290.00
చికెన్ స్కిన్ లెస్	300.00

పాత్రికేయులపై దాడి సిగ్గుచేటు

● మాజీ ఎమ్మెల్యే యరపతినేని

పిడుగురాళ్ల, ఫిబ్రవరి 20 : రాష్ట్రంలో వైసీపీ పాలన అధికారంలోకి వచ్చాక పత్రికలపై, పాత్రికేయులపై వైసీపీ ప్రభుత్వం, నాయకులు దాడులకు పాల్పడటం చూస్తే ప్రజాస్వామ్యంపై దాడి చేసినట్లుగానే భావించాలని గురజాల మాజీ ఎమ్మెల్యే, టీడీపీ సీనియర్ నేత యరపతినేని శ్రీనివాసరావు మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. వైసీపీ నాయకులు చేస్తున్న అక్రమాలను వెలికితీస్తున్నారని, సిద్ధం సభలో పేలవంగా ఉన్న విషయాలను ప్రజలకు తెలియజేయటం పాత్రికేయుల విధి అని యరపతినేని గుర్తుచేశారు. అనంతపురం రాప్తాడు సభలో ఆంధ్రజ్యోతి ఫొటోగ్రాఫర్‌పై వైసీపీ శ్రేణులు దాడిచేస్తున్న వైనం చూస్తే సమాజానికి వైసీపీ నాయకత్వం ఏం సందేశం ఇస్తున్నారని ప్రశ్నించారు. మొన్నటికి మొన్న అమరావతిలో ఇసుక అక్రమాలపై వాస్తవాలను ప్రచురించేందుకు సిద్ధమవుతున్న విలేకరిని, నిన్న రాప్తాడు ఆంధ్రజ్యోతి ఫొటోగ్రాఫర్‌ను, గతంలో మాచర్లలోనూ ఆంధ్రజ్యోతి పాత్రికేయుడిపై కూడా వైసీపీ శ్రేణులు పాశవికంగా దాడికి పాల్పడటం దేనికి సంకేతమో వైసీపీ నేతలు, జగన్ సమాధానం చెప్పాలన్నారు.

అరాచకాలను ప్రశ్నిస్తే దాడులా : కన్నా

సత్తెనపల్లి, ఫిబ్రవరి 20 : కర్నూలులో పత్రికా కార్యాలయంపై వైసీపీ నేతలు దాడులు చేయటాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని టీడీపీ అభ్యర్థి కన్నా లక్ష్మీనారాయణ మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. వైసీపీ ప్రభుత్వ అరాచకాలను ప్రశ్నించే పత్రికలపై, ఆ కార్యాలయాలపై, పత్రికా రిపోర్టర్లపై వైసీపీ నేతలు దాడులకు తెగబడుతున్నా రన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా వైసీపీ మద్దతుదారులు ఓటమి భయంతో దాడులకు పాల్పడుతున్నార న్నారు. పత్రికా స్వేచ్ఛను కాపాడాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరి పై ఉందన్నారు. రానున్న ఎన్నికల్లో ప్రజలు వైసీపీకి గుణపాఠం చెప్పటం ఖాయమని కన్నా అన్నారు.



ర్యాలీలో పాల్గొన్న జర్నలిస్టులు, వివిధ రాజకీయ పార్టీల నాయకులు

పాత్రికేయులపై దాడికి నల్లబ్యాడ్జీలతో నిరసన ర్యాలీ


అమరావతి, ఫిబ్రవరి 20 : రాష్ట్రంలో పాత్రికేయులపై వైసీపీ గూండాల దాడిని నిరసిస్తూ అమరావతిలో మంగళవారం సాయంత్రం జర్నలిస్టులు నిర్వహించిన నిరసన ర్యాలీలో నియోజకవర్గ జర్నలిస్టులతో పాటు ప్రతిపక్ష రాజకీయ పార్టీల నేతలు, ప్రజాసంఘాల నాయకులు నల్లబ్యాడ్జీలు ధరించి పాల్గొన్నారు. ముందుగా బస్టాండ్ సెంటర్‌లోని డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి స్థానిక పోలీసు స్టేషన్ వరకు నిరసన ర్యాలీ నిర్వహించారు. అనంతపురం జిల్లాలోని రాప్తాడు వద్ద ఆంధ్రజ్యోతి ఫొటోగ్రాఫర్ శ్రీకృష్ణపై, మల్లాది ఇసుక రీచ్‌లో విలేకరి పరమేశ్వరరావు పై దాడి చేసిన వైసీపీ గూండాలను ఇంత వరకు పోలీసులు అరెస్టు చేయలేదని, వారిని వెంటనే అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలని నాయకులు డిమాండ్ చేశారు. క్రోసూరు రోడ్డు సెంటర్‌లో మానవహారంగా నిల్చుని తమ నిరసన తెలిపారు. దాడులకు పాల్పడిన వారిపై చర్యలు తీసుకోవాలని, భవిష్యత్‌లో ఇలాంటి సంఘటనలు జరుగకుండా చూడాలని తహసీల్దార్ కార్యాలయం, పోలీసు స్టేషన్‌లో వినతిపత్రాలు అందజేశారు. కార్యక్రమంలో జర్నలిస్టులతో పాటు టీడీపీ నాయకులు కె.వసంతరావు, షేక్ జానీ, బి.వెంకటేశ్వరరావు, షేక్ బాబు, శౌరయ్య, పి.సాయిబాబు, ఐజియ్య, సుందరరావు, జనసేన పార్టీ నాయకులు రాయి సత్యనారాయణ, పులి నాగు, డి.శ్రీను, కోలా శ్రీనివాసరావు, కాంగ్రెస్ నాయకులు షేక్ బాజీ, బీజేపీ నాయకులు వెంకటేశ్వరరావు, సీపీఎం నాయకులు బి.సూరిబాబు, మోహిద్దీన్ వలి, టి.లక్ష్మణ్, సీపీఐ నాయకులు బి.రామకృష్ణ, ఎం.శ్రీనివాసరావు, టీఎన్‌టీయూసీ నాయకులు షేక్ ఖాన్‌సాహెబ్ తదితరులు పాల్గొని పాత్రికేయులపై దాడిని ఖండించారు.

జర్నలిస్టుల పై దాడి చేయటం సిగ్గు చేటు

సత్తెనపల్లి, ఫిబ్రవరి 20 : అనంతపురం జిల్లాలో ముఖ్యమంత్రి సిద్ధం సభ కవరేజ్‌కి వెళ్ళిన ఆంధ్రజ్యోతి ఫొటోగ్రాఫర్ కృష్ణపై వైసీపీ నాయకులు, కార్యకర్తలు దాడి చేయటాన్ని టీడీపీ జిల్లా అధికార ప్రతినిధి కొండవీటి దత్తాత్రేయులు, టీడీపీ జిల్లా నాయకులు అంకాళ్ళ ప్రభుదాసు మంగళవారం వేర్వేరు ప్రకటనల్లో ఖండించారు. అమరావతిలో కూడా ఇసుక అక్రమాలు వెలికి తీస్తున్న జర్నలిస్టులపై జరిగిన దాడిని ఖండించారు. దాడి చేసిన వారిపై తక్షణమే కేసులు నమోదు చేసి కఠినంగా శిక్షించాలని వారు డిమాండ్ చేశారు.

కాసు పర్యటన

దాచేపల్లి, ఫిబ్రవరి 20 : మండలంలో ఎమ్మెల్యే కాసు మహేష్‌రెడ్డి మంగళవారం పర్యటించారు. తొలుత తంగెడ గ్రామంలోని విద్యుత్ సబ్‌స్టేషన్‌ను, అనంతరం నడికూడి గ్రామంలోని వైద్యశాలను ప్రారంభించారు. ఆయా కార్యక్రమాలలో మూలగుండ్ల ప్రకాష్‌రెడ్డి, కటకం జయశ్రీ, కొప్పుల సాంబయ్య, మందపాటి రమేష్‌రెడ్డి, కోట కృష్ణ, టమాట సుభాని తదితరులు పాల్గొన్నారు.



రైతులపై మొండి వైఖరి అవలంభిస్తున్న ప్రభుత్వం

● నియోజకవర్గ టీడీపీ అభ్యర్థి కన్నా లక్ష్మీనారాయణ

సత్తెనపల్లి, ఫిబ్రవరి 20 : రాష్ట్ర ప్రభుత్వం రైతుల పట్ల మొండి వైఖరి అవలంభిస్తుందని టీడీపీ అభ్యర్థి కన్నా లక్ష్మీనారాయణ అన్నారు. పట్టణంలోని టీడీపీ ప్రజా వేదికలో నియోజక వర్గ టీడీపీ రైతు సంఘ నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారం జరిగింది. సమావేశంలో కన్నా మాట్లాడుతూ రాజధాని కోసం భూములు ఇచ్చిన రైతులను ప్రభుత్వం ఎన్నో విధాలుగా ఇబ్బందులకు గురి చేస్తుందన్నారు. అమరావతి రాజధాని రైతులను దృష్టిలో పెట్టుకొని రైతు నేతలంతా సైకో జగన్‌ను ఇంటికి పంపేందుకు కృషి చేయాలన్నారు. రాజధాని ఫైల్స్ సినిమాను రైతులంతా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగు రైతు నేతలు మద్దూరి వీరారెడ్డి, రాయపాటి నానయ్య, కోమటినేని శ్రీనివాసరావు, బండారు పల్లి నరసింహారావు, సాంబశివరావు, జీ.జగన్ మోహన్‌రావు, బీ.భాస్కరరావు, మల్లవరపు చంద్రశేఖర్ పాల్గొన్నారు. కాగా ఒంగోలు తెలుగు రైతు రాష్ట్ర అధ్యక్షుడు శ్రీనివాసరెడ్డి పై దాడిని కన్నా లక్ష్మీనారాయణ, సంఘ నేతలు ఖండించారు.

టీడీపీ, జనసేన కూటమికి పట్టం కట్టేందుకు ప్రజలు సిద్ధం

నకరికల్లు, ఫిబ్రవరి 20 : రోజురోజుకు రాష్ట్రంలో టీడీపీ బలపడుతుందని, వైసీపీ ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలతో ప్రజలు విసుగుచెందారని, రానున్న ఎన్నికల్లో టీడీపీ, జనసేన కూటమికి ప్రజలు పట్టం కట్టేందుకు సిద్ధమయ్యారని సత్తెనపల్లి నియోజకవర్గ టీడీపీ అభ్యర్థి కన్నా లక్ష్మీనారాయణ అన్నారు. నకరికల్లులో 20 కుటుంబాలకు చెందిన వారు సోమవారం రాత్రి కన్నా సమక్షంలో టీడీపీలో చేరారు. గతంలో టీడీపీలో ఉన్న కొంతమంది వైసీపీ అధికారంలోకి వచ్చాక అందులో చేరిన వారు తిరిగి టీడీపీ గూటికి చేరుకున్నారు. పార్టీలో చేరిన వారిలో నకరికల్లు మాజీ సర్పంచ్ సంగుల కొండలు, ఆయన అనుచరులు టీడీపీలో చేరారు. ఈ కార్యక్రమంలో టీడీపీ జిల్లా ఉపాధ్యక్షుడు నాగోతు శౌరయ్య, డాక్టర్ సింగరాజు సాయి కృష్ణ, తిరుమలశెట్టి వెంకటరావు, మాజీ ఎంపీపీ సాగి కోటేశ్వరరావు, షేక్ అలీ బాషా, రావిళ్ళ గోపీకృష్ణ తదితరులున్నారు.



నకరికల్లులో టీడీపీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న కన్నా లక్ష్మీనారాయణ

టీడీపీలో చేరిక

సత్తెనపల్లి, ఫిబ్రవరి 20 : పట్టణంలోని కన్నా లక్ష్మీనారాయణ కార్యాలయంలో 4వ వార్డుకు చెందిన ఆర్యవైశ్య నేత పొట్టి సుబ్రహ్మణ్యం మంగళవారం వైసీపీ నుంచి టీడీపీలో చేరారు. ఆయనకు కన్నా పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో దూపగుంట్ల జానకి రామారావు, పోట్ల ఆంజనేయులు, గుంటూరు ఆశీర్వాదం తదితరులు ఉన్నారు.

చంద్రబాబుతోనే భవిష్యత్ : అమీర్‌అలి

పిడుగురాళ్ల, ఫిబ్రవరి 20 : రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వస్తేనే మహిళల భద్రత, అన్నివర్గాల సంక్షేమం కొనసాగుతుందని జిల్లా మైనారిటీ సెల్ అధ్యక్షుడు సయ్యద్ అమీర్‌అలి తెలిపారు. 8వ వార్డులో మంగళవారం రాత్రి బాబు ష్యూరిటీ-భవిష్యత్తుకు గ్యారంటీ కార్యక్రమం నిర్వహించారు. ఇంటింటికి భవిష్యత్‌కు గ్యారంటీ కార్డులను అందించారు. కార్యక్రమంలో షేక్ అబ్దుల్ రసూల్, సామానాయక్, సైదా, షేక్ బాజి, తెలుగు మహిళలు కె. లక్ష్మీ, జి.వెంకటరమణ, కోకాటి శారద, చల్లా అంజమ్మ, పాల్గొన్నారు.

బాల్యవివాహాలపై అవగాహన సదస్సు

మాచవరం, ఫిబ్రవరి 20 : మండలంలోని చెన్నాయపాలెం గ్రామంలో ఐసీడీఎస్ ఆధ్వర్యంలో లింగవివక్షత, బాల్యవివాహాలపై అంగన్‌వాడీ టీచర్లకు, వైద్యసిబ్బందికి మంగళవారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఐసీడీఎస్ సీడీపీవో శ్రీవల్లి బాల్య వివాహాలు వలన కలిగే నష్టాల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో సూపర్‌వైజర్ వెంకటలక్ష్మమ్మ, కోటేశ్వరి, అన్నపూర్ణ, వైద్యాధికారిణి, హెల్త్ సూపర్‌వైజర్లు, అంగన్‌వాడీ టీచర్లు, ఎఎన్‌ఎంలు, ఆశ వర్కర్లు పాల్గొన్నారు.

రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో గొడుగులు పంపిణీ

పిడుగురాళ్ల, ఫిబ్రవరి 20 : పిడుగురాళ్ల రోటరీక్లబ్ ఆధ్వర్యంలో మంగళవారం చిరు వ్యాపారులకు గొడుగులు పంపిణీ చేశారు. ఎండ తీవ్రతను దృష్టిలో ఉంచుకొని చిరు వ్యాపారులకు అండగా ఉండేందుకు రూ.పది వేల విలువ చేసే గొడుగులను ఐదుగురు చిరు వ్యాపారులకు రోటరీక్లబ్ అధ్యక్షుడు ఆత్మకూరి గురవయ్య, కొత్త రవి, పూర్ణ, డాక్టర్ విష్ణుబాబు, పసుమర్తి రమేష్, పచ్చిపులుసు పాపయ్యగుప్తా, కోట రమేష్, కాకుమాను గోపి, గర్రె సుబ్రహ్మణ్యం, కాకుమాను శ్రీనివాస్, సీరుమళ్ల రాజేష్, కొత్త హనుమంతరావు అందించారు.

బెల్ట్‌షాపులకు మద్యం తరలించొద్దు

● జిల్లా ప్రొహిబిషన్ ఎక్సైజ్ సూపరింటెండెంట్ నాగేశ్వరరావు

గురజాలటౌన్, ఫిబ్రవరి 20: ప్రభుత్వ మద్యం దుకాణాల నుంచి బెల్ట్‌షాపులకు మద్యం తరలించవద్దని జిల్లా ప్రొహిబిషన్ ఎక్సైజ్ సూపరింటెండెంట్ నాగేశ్వరరావు అన్నారు. పట్టణంలో ఆయన ప్రభుత్వ మద్యం దుకాణాల సూపర్‌వైజర్లు, సేల్స్‌మెన్‌లతో మంగళవారం సమావేశమయ్యారు. ఆయన మాట్లాడుతూ దుకాణాల్లో రికార్డుల నిర్వహణ సక్రమంగా ఉండాలన్నారు. ఎమ్మార్పీ ధరలకు మించి మద్యం విక్రయించవద్దన్నారు. నిబంధనలకు అతిక్రమిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ సమావేశంలో సెబ్ సీఐ బుజ్జిబాబు, ఎస్‌ఐ హరిబాబు తదితరులు పాల్గొన్నారు.

వైసీపీ ప్రభుత్వ వారధులే వలంటీర్లు : పీఆర్కే



సభలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే పీఆర్కే

దుర్గి, ఫిబ్రవరి 20 : రాష్ట్ర ప్రభుత్వం అభివృద్ధిలో ముందుకు సాగేందుకు వలంటీర్లు వారధుల్లా పనిచేస్తున్నారని ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి అన్నారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయం వద్ద మంగళవారం వలంటీర్లకు సేవా రత్న, మిత్ర, వజ్ర అవార్డులను అందించారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ శెట్టిపల్లి యలమంద, మార్కెట్‌యార్డు మాజీ చైర్మన్ వెలిదండి గోపాల్, ఎంపీపీ యేచూరి సాయిశంకర్, ఉన్నం వెంకటేశ్వర్లు, కటకం రామారావు, చిన వెంకటయ్య, యకటీల బుచ్చిబాబు తదితరులు పాల్గొన్నారు.

● కారంపూడి, ఫిబ్రవరి 20: స్థానిక మండల పరిషత్ కార్యాలయం వద్ద జరిగిన వాలంటీర్లకు అవార్డుల ప్రదానం సభలో ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి పాల్గొని మాట్లాడారు. అనంతరం వలంటీర్లకు సేవా వజ్ర, సేవా రత్న, సేవా మిత్ర అవార్డులు అందించి వారిని సన్మానించారు. ఎంపీడీవో శ్రీనివాసరెడ్డి అధ్యక్షత జరిగిన కార్యక్రమంలో ఎంపీపీ బొమ్మిన సావిత్రి అల్లయ్య, జడ్పీటీసీ షేక్ షఫి, మాజీ ఎంపీపీ మేకల శారదా శ్రీనివాసరెడ్డి, వైసీపీ మండల కన్వీనర్ కొంగర సుబ్రహ్మణ్యం, మిర్యాల యర్ర గురవారెడ్డి, కొమ్ము చంద్రశేఖర్, మందాల అంజిరెడ్డి, సొసైటీ చైర్మన్ నల్ల గురవారెడ్డి, ప్రజాప్రతినిధులు పాల్గొని ఎమ్మెల్యే పీఆర్కేను దుశ్శాలువలతో సన్మానించారు.

● రెంటచింతల, ఫిబ్రవరి 20 : స్థానిక షాదీఖానాల్లో సోమవారం వలంటీర్లతో నిర్వహించిన సమావేశంలో ఒకరికి సేవా వజ్ర, ఐదుగురికి సేవారత్న, 253 మందికి సేవా మిత్రలను ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ పాముల సంపూర్ణమ్మ, ఉపాధ్యక్షుడు శౌరిరెడ్డి, ఎంపీడీవో శివశంకర్, సర్పంచ్ పేర్ల చౌడమ్మ, వైసీపీ మండల కన్వీనర్ గొట్టం బ్రహ్మారెడ్డి, మాజీ ఎంపీపీ చౌడేశ్వరీ, మాజీ సర్పంచ్ అల్లం ప్రతాపరెడ్డి, జిల్లా జేసీఎస్ కన్వీనర్ మోర్తల ఉమ, మాజీ జడ్పీటీసీ భాస్కరరెడ్డి, ఇన్నారెడ్డి, గుండా కిషోర్, గొట్టం భాస్కరరెడ్డి, పమ్మి సీతయ్య పాల్గొన్నారు.

టీడీపీ నుంచి వైసీపీలో చేరిక

మాచర్ల, ఫిబ్రవరి 20 : మండలంలోని ఏడో మైలుకు చెందిన 30 టీడీపీ కుటుంబాలు మంగళవారం ఆ పార్టీని వీడి వైసీపీలో చేరారు. పట్టణంలోని వైసీపీ కార్యాలయంలో ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి వీరికి పార్టీ కండువాలను కప్పి సాదరంగా ఆహ్వానించారు.

వలంటీర్లకు పురస్కారాలు అందజేత

క్రోసూరు, ఫిబ్రవరి 20 : పెదకూరపాడు నియోజకవర్గంలో 1378 మంది వలంటీర్లకు రూ.2.11 కోట్లు పురస్కారాలను ఎమ్మెల్యే నంబూరు శంకరరావు అందజేశారు. క్రోసూరులోని ఎమ్మెల్యే కార్యాలయం వద్ద మంగళవారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో నియోజకవర్గంలోని ఐదు మండలాలకు చెందిన వలంటీర్లకు సేవా వజ్ర, సేవా రత్నం, సేవా మిత్ర పురస్కారాలను ఆయన అందించారు. క్రోసూరు మార్కెట్ యార్డులో ఈనెల 22న బీసీల ఆత్మీయ సమావేశం నిర్వహించనున్నట్టు, నరసరావుపేట పార్లమెంట్ వైసీపీ అభ్యర్థి అనీల్ కుమార్ యాదవ్ హాజరుకానున్నట్టు తెలిపారు.

బకాయిలు చెల్లించకుంటే విద్యుత్ సరఫరా నిలిపివేస్తాం

కారంపూడి, ఫిబ్రవరి 20 : మండల పరిధిలో రూ.10.46 కోట్లకు పైబడి విద్యుత్ బకాయిలు పేరుకుపోయాయని, బకాయిలు చెల్లించకుంటే విద్యుత్ సరఫరా నిలిపివేస్తామని విద్యుత్ శాఖాధికారులు మంగళవారం ఎంపీడీవో శ్రీనివాసరెడ్డికి నోటీసులు అందించారు. గురజాల జూనియర్ అకౌంట్ ఆఫీసర్ రామారావు మాట్లాడుతూ 15వ ఆర్థిక సంఘం నిధులు నుంచి విద్యుత్ బకాయిలు 15 శాతం చెల్లించాలని కోరినప్పటికీ పంచాయతీ సర్పంచ్‌లు, కార్యదర్శులు అమలు చేయలేదన్నారు. నోటీసులు అందించిన వారిలో సీనియర్ అసిస్టెంట్ అబ్దుల్ సలీం, లైన్‌మెన్లు పాపారావు, కృష్ణ ఉన్నారు.

రాష్ట్ర వ్యాప్త కళాశాలగా ఏపీఆర్‌డీసీ : ప్రిన్సిపల్

విజయపురిసౌత్, ఫిబ్రవరి 20 : స్థానిక ఏపీఆర్‌డీసీని మరింత అభివృద్ధి చేసేందుకు రెసిడెన్షియల్ పద్ధతిలోనే రాష్ట్ర వ్యాప్త కళాశాలగా నిర్వహించేందుకు ఉన్నత విద్యాశాఖ నిర్ణయించినట్లు కళాశాల ప్రిన్సిపాల్ వైఎస్ఎస్ చౌదరి తెలిపారు. కళాశాలలో మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. ఏపీఆర్‌డీసీని కమిషనరేట్ ఆఫ్ కాలేజియట్ ఎడ్యుకేషన్‌కు బదిలీ చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసిందన్నారు. ఏపీఆర్‌ఈఐ సొసైటీలో డిగ్రీ కళాశాల లేనందున ఈ కళాశాలకు అధ్యాపకుల నియామకంలో ఇబ్బందులు ఎదురవుతున్నాయన్నారు. కెమిస్ట్రీ, ఫిజిక్స్, కామర్స్, ఇంగ్లీష్ సబ్జెక్టులలో అధ్యాపకులు లేక చాలా కాలంగా విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారన్నారు. పీఎం ఉప స్కీమ్‌ల ద్వారా నూతన కోర్సులకు, హాస్టల్ నిర్మాణానికి నిధులు విడుదలకావడమే కాకుండా నూతన అధ్యాపకుల నియామకం కూడా జరుగుతుందన్నారు. రాష్ట్ర వ్యాప్త పరీక్ష రాసి ఎంపికైన గ్రామీణ ప్రాంత విద్యార్థులకు నాణ్యమైన విద్య అందుతుందని, ప్రభుత్వ నిర్ణయంపై ప్రిన్సిపాల్ చౌదరి కృతజ్ఞతలు తెలిపారు.

ఇంటి పన్నులు వసూలు చేయాలి

క్రోసూరు, ఫిబ్రవరి 20 : ఫిబ్రవరి నెలాఖరు నాటికి మండలంలో 50 శాతంకు పైగా ఇంటి పన్నులు వసూలు చేయాలని డివిజనల్ పంచాయతీ అధికారి బుట్టా రమణయ్య ఆదేశించారు. క్రోసూరు మండల పరిషత్ కార్యాలయంలో ఇంటి పన్నుల వసూళ్ళపై, గ్రామ పంచాయతీ ప్రణాళికల పురోగతిపై గ్రామ కార్యదర్శులతో మంగళవారం ఆయన సమావేశం నిర్వహించారు. ప్రతి గ్రామంలో నిర్దేశించిన లక్ష్యాలను పూర్తి చేసేందుకు పంచాయతీ కార్యదర్శులు శ్రద్ధ వహించాలన్నారు. గ్రామ పంచాయతీలకు సంబంధించిన అన్ని రకాల పనులను నిర్వహించాల్సిన బాధ్యత కార్యదర్శులపై ఉందన్నారు. పారిశుధ్యం, తాగునీరు మొదలైన వాటిపై దృష్టి పెట్టాలన్నారు. ఆయనతో పాటు ఈవోపీఆర్‌డీ శివరామయ్య కార్యక్రమంలో పాల్గొన్నారు.

రేపు ప్రసన్నాంజనేయ స్వామి దేవాలయ పునఃప్రతిష్ఠ

పెదకూరపాడు, ఫిబ్రవరి 20 : మండలంలోని గారపాడులో ఈ నెల 22వ తేదీన శ్రీ ప్రసన్నాంజనేయ స్వామి దేవాలయ పునఃప్రతిష్ఠ మహోత్సవం జరుగుతుందని ప్రసన్నాంజనేయ స్వామి దేవాలయ అభివృద్ధి కమిటీ చైర్మన్ గణేష్ మాధవరావు, కార్యదర్శి కంకణాల శివాజీ మంగళవారం తెలిపారు. గురువారం ఉదయం 9:35 గంటలకు పునఃప్రతిష్ఠా మహోత్సవం జరుగుతుందని ఈ కార్యక్రమంలో భక్తులందరూ పాల్గొని స్వామి వారి ఆశీస్సులు పొందాలని కోరారు.

తెలుగు రైతు అధ్యక్షుడు శ్రీనివాసరెడ్డిపై దాడికి ఖండన

అమరావతి, ఫిబ్రవరి 20 : ఏపీ తెలుగు రైతు అధ్యక్షుడు మర్రెడ్డి శ్రీనివాసరెడ్డిపై జరిగిన హత్యాయత్నంపై తెలుగు రైతు జిల్లా నాయకులు కె.వసంతరావు తీవ్రంగా ఖండించారు. శ్రీనివాసరెడ్డిపై ఒంగోలులో మారణాయుధాలతో దాడి చేసిన దుండగులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. శ్రీనివాసరెడ్డి క్షేమంగా ఆసుపత్రి నుంచి బయటకు రావాలని ఆశాభావం వ్యక్తం చేశారు. వసంతరావుతో పాటు పలువురు టీడీపీ నాయకులు దాడిని ఖండించారు.

ఉత్సాహంగా ఎడ్ల బలప్రదర్శన పోటీలు

● పాలపండ్ల విభాగంలో పెదకూరపాడు ఎడ్ల జతకు ప్రథమస్థానం

మాచవరం, ఫిబ్రవరి 20: మాచవరం మండలం మోర్జంపాడు గ్రామంలో ఉన్న శ్రీ లక్ష్మీనరసింహస్వామి 68వ కల్యాణ మహోత్సవాన్ని పురస్కరించుకొని రాష్ట్రస్థాయి ఎడ్ల బలప్రదర్శన పోటీలను గ్రామపెద్దలు తంగెడ రామకృష్ణారావు మంగళవారం ప్రారంభించారు. పాలపండ్ల విభాగంలో మొత్తం 11 జతలు పాల్గొనగా పెదకూరపాడు గ్రామానికి చెందిన బెల్లంకొండ రామాయమ్మ, ఏటుకూరి శ్రీనివాసరావు కంబైన్డ్ ఎడ్లజత 4052.10 అడుగుల దూరాన్ని లాగి ప్రథమ స్థానాన్ని కైవసం చేసుకున్నాయి. పెదకూరపాడు గ్రామానికి చెందిన కన్నెదార రామ్‌తేజచౌదరి, ఎన్‌టీఆర్ జిల్లా నందిగం మండలం రామిరెడ్డిపల్లె గ్రామానికి చెందిన బట్ట కార్తికేయ కంబైన్డ్ ఎడ్లజత 3975.3 అడుగుల దూరాన్ని లాగి రెండవస్థానంలో నిలిచింది. ప్రకాశం జిల్లా రాచర్ల మండలం కుంటకాడిపల్లె గ్రామానికి చెందిన దండూరి శ్రీరాములు ఎడ్లజత 3,669 అడుగుల దూరాన్ని లాగి మూడో స్థానంలో నిలిచాయి. పల్నాడు జిల్లా దుర్గి మండలం ఆత్మకూరు గ్రామానికి చెందిన కె.అచ్చయ్య ఎడ్లజత, ప్రకాశం జిల్లా రాచర్ల మండలం ఆరవీటకోట గ్రామానికి చెందిన షేక్ దస్తగిరి ఎడ్లు, ప్రకాశం జిల్లా మార్కాపురం మండలం బోడపాడు గ్రామానికి చెందిన శ్రీరంగం కంబైన్డ్ ఎడ్లజత సమానంగా లాగడంతో 4, 5 స్థానాలను రెండుజతలకు సమానంగా అందజేయడం జరిగింది. పల్నాడు జిల్లా మాచవరం గ్రామానికి చెందిన అత్తలూరి లక్ష్మీతిరుపతమ్మ ఎడ్లు 6వ స్థానంలో నిలిచాయి. ప్రకాశం జిల్లా గిద్దలూరు మండలం అక్కలరెడ్డిపల్లె గ్రామానికి చెందిన కూతుర్ల దీక్షిత్‌రెడ్డి, నిశాంత్‌రెడ్డి ఎడ్లు 7వ స్థానంలో నిలిచాయి. న్యాయనిర్ణేతలుగా సూరపనేని రాధాకృష్ణ, దుగ్గి శ్రీనివాసరావులు వ్యవహరించారు.

భీష్మ ఏకాదశి వేడుకలు

విజయపురిసౌత్, ఫిబ్రవరి 20: స్థానిక శ్రీసీతారామాలయంలో మంగళవారం భీష్మ ఏకాదశి వేడుకలను ఘనంగా నిర్వహించారు. అష్టోత్తర శతనామావలి, విష్ణు సహస్రనామ పారాయణం తదితర పూజలు నిర్వహించారు.

● దాచేపల్లి, ఫిబ్రవరి 20 : భీష్మఏకాదశితో దాచేపల్లిలోని శ్రీ రంగనాయకస్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. విష్ణు సహస్రనామ పారాయణం జరిగింది. అనంతరం స్వామివారికి లక్ష తులసి దళాలతో పలురకాల పుష్పాలతో ప్రత్యేక అర్చన నిర్వహించారు. ఆయా కార్యక్రమాలకు శ్రీ వెంకటేశ్వర మహిళా మండలి, అంకమ్మతల్లి మహిళా మండలి, శ్రీ వాసవి మహిళా మండలి భక్తులు హాజరయ్యారు.

రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే చంద్రబాబు రావాలి

● మాజీ మేయర్ కన్నా నాగరాజు



మహిళలకు కర్ర పత్రాలు అందజేస్తున్న కన్నా నాగరాజు, పవన్‌కుమార్ తదితరులు

రాజుపాలెం, ఫిబ్రవరి 20 : రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలంటే రానున్న ఎన్నికల్లో చంద్రబాబునాయుడు అధికారంలోకి రావాలని టీడీపీ, జనసేన పార్టీల ఉమ్మడి అభ్యర్థి కన్నా లక్ష్మీనారాయణ తనయుడు, మాజీ మేయర్ కన్నా నాగరాజు పిలుపునిచ్చారు. మండలంలోని ఆకుల గణపవరం గ్రామంలో మంగళవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా నాగరాజు గ్రామంలోని ఇంటింటికి తిరిగి టీడీపీ ముద్రించిన కరపత్రాలను మహిళలకు అందజేశారు. ఈ మండల పార్టీ అధ్యక్షుడు పళ్లపాటి పెద్దిరాజు, నియోజకవర్గ టీడీపీ నాయకుడు డాక్టర్ వడ్డెంపూడి పవన్‌కుమార్, మాజీ ఎంపీపీ నర్రా బాబూరావు, గ్రామ పార్టీ అధ్యక్షుడు నర్రా మల్లయ్య, కుర్రా మల్లికార్జునరావు, మురికిపూడి కమలాకర్, మోరసా శ్రీనవాసరావు, పాడి పెద వెంకటేశ్వర్లు, బీసీ సెల్ ప్రధాన కార్యదర్శి లేబాకుల బ్రహ్మయ్య తదితరులున్నారు.

టీడీపీ కార్యకర్తకు వడ్డెంపూడి ఆర్థికసాయం

రాజుపాలెం, ఫిబ్రవరి 20 : ఆకులగణపవరం గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ క్రియాశీలక కార్యకర్తలు చందోలు రాము, కాకుమాను లక్ష్మణులు ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో గాయపడి చికిత్స పొంది ఇంటికి వచ్చారు. ఈ విషయం తెలుసుకున్న నియోజకవర్గ టీడీపీ నాయకుడు డాక్టర్ వడ్డెంపూడి పవన్ కుమార్ గాయపడిన రాము, లక్ష్మణుల ఇళ్లకు చేరుకొని ఒక్కొక్కరికి రూ.20 వేల ఆర్థిక సహాయం అందజేశారు. కాలుభాగాన్ని కోల్పోయిన కార్యకర్తకు కృత్రిమ కాలు ఏర్పాటుకు అయ్యే ఖర్చు మొత్తం తానే భరిస్తానని హామీ ఇచ్చారు. డాక్టర్ పవన్‌కుమార్‌ను పలువురు గ్రామ, మండల పెద్దలు అభినందించారు.

టీడీపీతోనే ముస్లిం మైనార్టీల అభివృద్ధి

రాజుపాలెం, ఫిబ్రవరి 20 : తెలుగుదేశం పార్టీ అధికారంలో ఉన్న సమయంలోనే ముస్లిం, మైనార్టీల అభివృద్ధి జరిగిందని ఆ పార్టీ నాయకుడు డాక్టర్ కోడెల శివరాం తెలిపారు. మండలంలోని రెడ్డిగూడెం గ్రామంలోని ముస్లిం, మైనార్టీలను మంగళవారం ఆయన కలిశారు. ఈ సందర్భంగా కోడెల వారి యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం కోడెల మాట్లాడుతూ రాబోయేది చంద్రన్న రాజ్యం అని, ముస్లిం, మైనార్టీలకు టీడీపీ పెద్దపీట వేస్తుందన్నారు.

అంబటి.. విమర్శలు మానుకో : టీడీపీ

సత్తెనపల్లి, ఫిబ్రవరి 20 : రోడ్లు మీద డ్యాన్స్‌లు వేసుకొనే మంత్రి అంబటి రాంబాబు టీడీపీ జాతీయ నేతలను, జనసేన నేత పవన్ కళ్యాణ్‌ను విమర్శిస్తే సహించేది లేదని టీడీపీ జిల్లా అధికార ప్రతినిధులు ఆళ్ళ సాంబయ్య, కొండవీటి దత్తాత్రేయులు, పూజల వెంకట కోటయ్య, వక్కంటి అజయ్‌కుమార్ అన్నారు. టీడీపీ ప్రజా వేదికలో మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ చంద్రబాబు నాయుడు, లోకేష్, బాలకృష్ణ, పవన్ కళ్యాణ్‌ల పై మంత్రి అంబటి రాంబాబు చేసిన వ్యాఖ్యలను వారు ఖండించారు. నీటి పారుదల శాఖ మంత్రి ఐన అంబటి ఏ రోజు కూడా రైతుల సంక్షేమం పట్టించు కోలేదన్నారు.

నేడు రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీలు

సత్తెనపల్లి, ఫిబ్రవరి 20 : పట్టణంలోని వృందా మహిళా జూనియర్ కళాశాలలో 33వ రాష్ట్ర సబ్ జూనియర్స్ అంతర్ జిల్లా స్థాయి బాల బాలికల కబడ్డీ పోటీలు ఈనెల 21వ తేదీ నుంచి 23వ తేదీ వరకు జరుగుతాయని నిర్వాహకులు మంగళవారం విలేకరులకు తెలిపారు. మంత్రి అంబటి రాంబాబు, కలెక్టర్ ఎల్.శివశంకర్, ఎస్పీ రవిశంకర్‌రెడ్డి పోటీలను ప్రారంభిస్తారని చెప్పారు.

వివాహిత అనుమానాస్పద మృతి

నకరికల్లు, ఫిబ్రవరి 20 : మండలంలోని చాగల్లులో వివాహిత అనుమానాస్పద స్థితిలో మృతి చెందింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... బాపట్ల జిల్లా, సంతమాగులూరు మండలం పరిటాలవారిపాలెం గ్రామానికి చెందిన వెంకట రాజేశ్వరిని పది సంవత్సరాల క్రితం నకరికల్లు మండలం చాగల్లు గ్రామానికి చెందిన అంబటి రామకృష్ణతో వివాహం జరిపించారు. ఇటీవల వెంకట రాజేశ్వరి బాబాయి కుమార్తెను రామకృష్ణ సోదరునికి ఇచ్చి వివాహం చేయాలని సంబంధాలు కుదుర్చుకున్నారు. ఈ క్రమంలో రామకృష్ణ కుటుంబ సభ్యులతో ఇబ్బంది అని, ఈ పెళ్ళి సంబంధం వద్దని తన బాబాయి కు మార్తెకు వెంకట రాజేశ్వరి చెప్పినట్టు భర్త రామకృష్ణ, మరిది, అత్త, ఆడబిడ్డ వేధింపులకు గురి చేశారని మృతురాలి తండ్రి పుట్టా వీరయోగి ఆరోపించారు. వేధింపులు తట్టుకోలేక చెరువులో దూకి ఆత్మహత్యకు పాల్పడినట్టు వీరయోగి ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఎస్‌ఐ రాంబాబు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

గొడవలు సృష్టిస్తే కఠిన చర్యలు : ఎస్‌ఐ

బెల్లంకొండ, ఫిబ్రవరి 20 : గ్రామాల్లో గొడవలు సృష్టిస్తే కఠిన చర్యలు ఉంటాయని స్థానిక ఎస్‌ఐ రాజేష్ అన్నారు. బెల్లంకొండ పోలీసు స్టేషన్‌లో మంగళవారం ఆయా గ్రామాల ప్రజలతో సమావేశం ఏర్పాటు చేశారు. రాబోయే ఎన్నికలు ప్రశాంతంగా జరిగేలా ప్రజలు సహకరించాలని ఆయన కోరారు. అలా కాకుండా గొడవలు సృష్టిస్తే వారిపై పీడీ యాక్ట్‌తో పాటు కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అదే విధంగా గ్రామాల్లో మద్యం, కాపు సారా విక్రయ దారులు కాపు సారా అమ్మకాలను నిలిపివేయాలని, లేని ఎడల వారిపై కఠిన చర్యలు ఉంటాయన్నారు. ఈ సమావేశంలో హెడ్ కానిస్టేబుల్ కోటేశ్వరరావు, సిబ్బంది ఎల్ వెంకటేశ్వర్లు, వెంకటరావు తదితరులు పాల్గొన్నారు.

వైసీపీ మహిళా నేత మట్టి తరలింపుపై ఫిర్యాదు

పెదకూరపాడు, ఫిబ్రవరి 20 : తాము సాగు చేసుకుంటున్న భూమిలో ఎక్స్‌వేటర్ పెట్టి మట్టిని తీసి వైసీపీ మహిళా నేత అమ్ముకుంటుందని మండలంలోని ముస్సాపురం గ్రామానికి చెందిన పాటిబండ్ల సుబ్బారావు, బ్రహ్మం తెలిపారు. గ్రామానికి చెందిన అధికార పార్టీ నాయకురాలు, గ్రామ ఉప సర్పంచ్ బత్తుల జయమ్మ దౌర్జన్యంగా ప్రభుత్వం తమకు ఇచ్చిన భూమిలో ఎక్స్‌కవేటర్ ద్వారా మట్టి తీసి ట్రక్కు రూ.800కు విక్రయిస్తుందని వారు వివరించారు. తమ భూమిలో మట్టి తవ్వకాన్ని నిలిపివేయాలని తహసీల్దార్ ప్రభాకరరావుకు మంగళవారం వినతిపత్రం అందించారు.



నిరసన తెలియజేస్తున్న జర్నలిస్టు సంఘం నాయకులు

ఆంధ్రజ్యోతి ఫొటోగ్రాఫర్‌పై దాడికి నిరసన

వినుకొండ, ఫిబ్రవరి 20: అనంతపురం జిల్లా రాప్తాడులో ఆంధ్రజ్యోతి ఫొటో జర్నలిస్టు శ్రీకృష్ణపై వైసీపీ గూండాలు చేసిన దాడికి నిరసనగా వినుకొండ పట్టణంలో జర్నలిస్టులు మంగళవారం నిరసన ర్యాలీ చేపట్టారు. శివయ్యస్థూపం సెంటర్ నుంచి తహసీల్దార్ కార్యాలయం వరకు దాడికి పాల్పడిన వైసీపీ గూండాలను తక్షణమే అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలంటూ నినాదాలు చేశారు. అనంతరం తహసీల్దార్ కార్యాలయం వద్దకు చేరుకొని డిప్యూటీ తహసీల్దార్ అబ్బూరి వెంకటేశ్వర్లుకు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమానికి రైతు సంఘం అధ్యక్షుడు ఉలవలపూడి రాము సంఘీభావం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో లగడపాటి వెంకట్రావు, యార్లగడ్డ బుజ్జి, సోమశేఖర్, వెంకటేశ్వరరెడ్డి, అంజి, శ్రీనివాసరెడ్డి, సోమయ్య, సుబ్బారావు, బ్రహ్మం, శ్రీనివాసరావు, శంకర్, టి.శ్రీనివాసరావు, పారెళ్ల మల్లికార్జున్, వెంకటరెడ్డి, వెంకటేష్, కన్నయ్య, బుడ్డ మల్లి, రమేష్, సాయి, వెంకట్రావు, రత్తయ్య, సైదారావు, కృష్ణ, సుబ్బారావు, మస్తాన్ తదితరులు పాల్గొన్నారు.

ఇసుక దొంగతనంపై కేసు నమోదు

వినుకొండ టౌన్, ఫిబ్రవరి 20: ఈ నెల 14వ తేదీన మార్కెట్‌యార్డు ఆవరణలో పేదలకు పంపిణీచేసే ఇసుకను దొంగిలించిన సంఘటనపై పోలీసులు విచారణచేసి వెల్లటూరుకు చెందిన షైలా వీరయ్యయాదవ్ అనే వ్యక్తిపై కేసు నమోదు చేశారు. వినుకొండ మార్కెట్ యార్డు ఆవరణ నుంచి వెల్లటూరుకు ఇసుక తరలించారా లేక వెల్లటూరుకు చెందిన వ్యక్తి వినుకొండలో ఇసుక విక్రయించారా అన్నది తెలియాల్సి ఉంది. యార్డు ఆవరణలో ఇసుక లోడు లారీలు బయటకు తరలించేందుకు తాళాలు వేసిన గేట్లు ఎవరు తీశారన్న విషయం దర్యాప్తు చేస్తున్నారు.

ఘనంగా నాగమునీంద్రస్వామి తిరునాళ్ల

బొల్లాపల్లి, ఫిబ్రవరి 20: మండలంలోని పేరూరుపాడులో మంగళవారం నాగమునీంద్ర స్వామి తిరునాళ్ళ ఘనంగా జరిగాయి. తిరునాళ్ళ సందర్భంగా స్వామి వారికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. దేవాలయం వద్ద భారీ అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. తిరునాళ్ళ సందర్భంగా మూడు భారీ విద్యుత్ ప్రభలు, ఒక పాట కచేరి ఏర్పాటు చేశారు. వీటిని తిలకించేందుకు చుట్టుపక్కల గ్రామాల నుంచి ప్రజలు భారీగా తరలివచ్చారు. తిరునాళ్ళ సందర్భంగా ఎస్ఐ చెన్నకేశవులు బందోబస్తు ఏర్పాటు చేశారు.

మారెడ్డిపై హత్యాయత్నం చేసిన దుండగులను శిక్షించాలి: ముండ్రు

వినుకొండ, ఫిబ్రవరి 20: రాష్ట్ర తెలుగు రైతు సంఘం అధ్యక్షుడు మారెడ్డి శ్రీనివాసరెడ్డిపై హత్యాయత్నం చేసిన దోషులను శిక్షించాలని రాష్ట్ర తెలుగు రైతు సంఘం ఆర్గనైజింగ్ సెక్రటరీ ముండ్రు సుబ్బారావు మంగళవారం ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. వైసీపీ ప్రభుత్వంలో గుర్తింపుపొందిన నాయకులకే రక్షణ లేకపోతే సామాన్యులకు రక్షణ ఎలా ఉంటుందని సుబ్బారావు ధ్వజమెత్తారు.

స్థలాన్ని అప్పగించాలంటూ పోలీసు స్టేషన్ ఎదుట ఆందోళన

రొంపిచర్ల, ఫిబ్రవరి 20: రొంపిచర్ల పోలీసు స్టేషన్ ఎదుట నరసరావుపేటకు చెందిన శివకృష్ణ, అతని తల్లి అంజమ్మ మంగళవారం ఆందోళన చేపట్టారు. ప్రభుత్వం తమకు ఇచ్చిన స్థలాన్ని పోలీసు శాఖకు చెందిన హెడ్ కానిస్టేబుల్ రమేష్ ఆక్రమించాడని సెల్ఫీ వీడియో విడుదల చేశాడు. పోలీసులకు, అధికారులకు ఎన్నిసార్లు ఫిర్యాదుచేసినా పట్టించుకోవటం లేదని తెలిపారు. ఉన్నతాధికారులు స్పందించి న్యాయం చేయాలని సెల్ఫీ వీడియోలో వేడుకున్నాడు. సమస్య పరిష్కారం కాకపోతే ఆత్మహత్య చేసుకుంటామని బాధితులు తెలిపారు.

ఏపీని అభివృద్ధి లేని రాష్ట్రంగా మార్చిన జగన్

● టీడీపీ రాష్ట్ర కార్యనిర్వహణ కార్యదర్శి గోనుగుంట్ల

నరసరావుపేట టౌన్, ఫిబ్రవరి 20: దేశంలో అభివృద్ధి లేని రాష్ట్రంగా జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వం ఆంధ్రప్రదేశ్‌ను మార్చిందని టీడీపీ రాష్ట్ర కార్యనిర్వహణ కార్యదర్శి గోనుగుంట్ల కోటేశ్వరరావు విమర్శించారు. మంగళవారం నరసరావుపేట టీడీపీ పల్నాడు జిల్లా కార్యాలయంలో విలేకరుల సమావేశం జరిగింది. నిరుద్యోగులు ఉద్యోగాలు లేక ఆత్మహత్యలు చేసుకుంటున్నారని, పొలాలకు నీరులేక కొని సాగుచేసుకుంటున్నారంటే ఇంతకన్నా దుర్మార్గం ఏమనాఉందా? అని ప్రశ్నించారు. ప్రజలను చైతన్యవంతులు చేయడానికి జర్నలిస్టులు ఫొటోలు తీస్తారని, ఇది నేరమా? అని ప్రశ్నించారు. జర్నలిస్టులను చితకబాదుతున్నారంటే ప్రజాస్వామ్యం ఏమైందన్నారు. సంస్థల యాజమాన్యం దొరికితే చంపేసేవాళ్లం అంటున్నారని డీజీపీకి ఇది కనిపించటం లేదా, ప్రశ్నించిన వారిపై సీఐడీ వారు కేసులు పెట్టడంపై అభ్యంతరం వ్యక్తంచేశారు. స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి భూములు, ఇసుక దోచుకుంటున్నాడని, గంజాయిని కూడా అమ్మించాడని ఆరోపించారు. రాష్ట్రాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. సమావేశంలో తెలుగుయువత రాష్ట్ర అధికార ప్రతినిధి షేక్ మహమ్మద్ రఫీ తదితరులు పాల్గొన్నారు.

అరకొర సర్వీసులతో ప్రయాణికులు, విద్యార్థులకు ఇక్కట్లు

రొంపిచర్ల, ఫిబ్రవరి 20: మండలంలోని గ్రామాల్లో నడిచే ఆర్టీసీ అరకొర సర్వీసులతో అటు ప్రయాణికులు, ఇటు విద్యార్థులు ఇక్కట్లను ఎదుర్కొంటున్నారు. సాధారంగా రెండు సర్వీసులు నరసరావుపేట, ఏ ముప్పాళ్ళ మార్గంలో నడుస్తాయి. వీటితో పాటు ఉదయం, సాయంత్రం ఊడిజర్ల సర్వీసు గుంటూరు వరకు నడుస్తుంది. వినుకొండ నుంచి ఆరేపల్లి ముప్పాళ్ళ, బొగ్గరం మీదుగా వినుకొండ డిపోకు చెందిన రెండు సర్వీసులు ఉదయం, సాయంత్రం నడుస్తాయి. ఐతే సెలవు రోజులు, పండుగ రోజుల్లో ఈ సర్వీసులు సంగం కూడా నడవటం లేదు. దీంతో పాటు సీఎం సభలకు బస్సులు వెళ్తుండటంతో ఏపీ మోడల్ పాఠశాలకు వెళ్ళే విద్యార్థులు ఇక్కట్లను ఎదుర్కొంటున్నారు. ఊడిచర్ల సర్వీసు వారంలో కొద్ది రోజులు మాత్రమే నడుస్తుంది. ముప్పాళ్ళ సర్వీసులు ఆదివారం, పండుగ పర్వదినాల్లో ఒక సర్వీసు మాత్రమే నడుస్తుంది. కొద్దిరోజుల క్రితం గోగులపాడు నుంచి ఏపీ మోడల్ పాఠశాలకు వెళ్ళే బస్సు రద్దవ్వటంతో ముప్పాళ్ళ నుంచి వెళ్ళే సర్వీసులో విద్యార్థులంతా ఎక్కటంతో రెడ్డిపాలెం వెళ్ళాక ఆ సర్వీసు పాడైంది. దీంతో రాత్రిపూట సర్వీసు కూడా ఆలస్యమైంది. తరచూ ఇటువంటి పొరపాట్లు జరుగుతున్నా ఆర్టీసీ అధికారులు పట్టనట్టు వ్యవహరిస్తున్నారు. ఆర్టీసీ సర్వీసులు సక్రమంగా నడపకపోవటం వల్లే తాము ప్రైవేట్ వాహనాలను ఆశ్రయిస్తున్నామని తెలిపారు. ఆర్టీసీ అధికారులు లాభాలు రావటంలేదనే సాకుచూపి సర్వీసులను నిలిపివేస్తుంటపై ప్రయాణికులు అసహనం వ్యక్తం చేస్తున్నారు.

36మంది వాగ్దేవి డిగ్రీ విద్యార్థులకు ఉద్యోగాలు

నరసరావుపేట టౌన్, ఫిబ్రవరి 20: వాగ్దేవి డిగ్రీ కళాశాలలో చెన్నైకి చెందిన టాటా కాన్‌కేట్ కార్పొరేషన్ కంపెనీ మంగళవారం క్యాంపస్ డ్రైవ్ నిర్వహించింది. రాత పరీక్ష, గ్రూప్ డిస్కషన్, హెచ్‌ఆర్ రౌండ్లు నిర్వహించి 36మంది విద్యార్థులను అసోసియేట్ ఉద్యోగాలకు ఎంపిక చేశారు. విద్యార్థులకు శిక్షణ పూర్తయిన తర్వాత ఏడాదికి రూ.2.60లక్షలు వేతనంగా అందజేస్తారు. డిగ్రీ పూర్తయిన వెంటనే విధుల్లో చేరాల్సి ఉంటుందన్నారు. మొదటి సంవత్సరం నుంచే ఉద్యోగాలకు సంబంధించిన అంశాలు అన్ని విభాగాల్లో శిక్షణ ఇవ్వడం ద్వారా ఉద్యోగాలకు ఎంపికవుతున్నారని కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ రాయల శ్రీనివాసరావు తెలిపారు. ఉద్యోగాలకు ఎంపికైన విద్యార్థులను కళాశాల డైరెక్టర్లు కాట్ల రామకోటేశ్వరరావు, ఓగూరి నాగేశ్వరరావు, ఎం.కోటేశ్వరరావు, ఎస్.సురేష్‌బాబు, పి.కృష్ణారావు, ఐ.కృష్ణకిషోర్, ప్రిన్సిపాల్ కె.రాజేంద్రప్రసాద్, అధ్యాపకులు, అభినందించారు.

ఒకరికి పాముకాటు.. తప్పిన ప్రాణాపాయం

వినుకొండ టౌన్, ఫిబ్రవరి 20: వల్లభ పాల ఫ్యాక్టరీలో పనిచేసే కోటయ్య అనే వ్యక్తికి సోమవారం రాత్రి పాము కాటుకు గురయ్యాడు. స్థానికులు తెలిపిన వివరాలను ప్రకారం స్థానిక ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు జన్మదినం, వైసీపీ ఎంపీ అభ్యర్థి అనిల్‌కుమార్ వినుకొండ పర్యటన సందర్భంగా పట్టణంలోని జూనియర్ కళాశాల ఆవరణలో కోటయ్యతో పాటు మరికొంతమంది భోజన ఏర్పాట్లను పర్యవేక్షిస్తుండగా పాము కాటువేసింది. దీంతో స్నేహితులు, బంధువులు బాధితుడిని వినుకొండ ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. ప్రభుత్వ వైద్యాధికారి డాక్టర్ రజాక్ చికిత్స అందించారు. మంగళవారం ఉదయం ఆయనకు ప్రమాదం లేదని తెలపడంతో వైద్యశాల నుంచి ఇంటికి పంపించారు.

సంతగుడిపాడు పాఠశాలలో డీవైఈవో తనిఖీ

రొంపిచర్ల, ఫిబ్రవరి 20: మండలంలోని సంతగుడిపాడు జడ్పీ పాఠశాలను జిల్లా ఉప విద్యాశాఖ అధికారి కే.వేణుగోపాల్ మంగళవారం తనిఖీచేశారు. రికార్డులను పరిశీలించి మౌలిక వసతులను పరిశీలించారు. విద్యార్థులు, ఉపాధ్యాయులతో వేర్వేరుగా మాట్లాడారు. ప్రభుత్వం అందిస్తున్న సౌకర్యాలను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. మధ్యాహ్న భోజనం, బంగారు తల్లి పథకం, ఐరన్ మాత్రల పంపిణీ వంటి విషయాలను ప్రధానోపాధ్యాయులు శ్రీనివాసరావును అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో డీఎం సుభానీ, నగేష్, వెంకట జోషిలు, ప్యానల్ సిబ్బంది పాల్గొన్నారు.

జగనన్న కాలనీలో నీటికి కటకట

- రూ.40లక్షలు విద్యుత్ బకాయిలు
- దీంతో విద్యుత్ సరఫరా తొలగింపు
- నీటి వసతి లేక నిలిచిన ఇళ్ల నిర్మాణాలు
- కనీసం తాగునీటి వసతి కల్పించాలి
- అధికారులకు జగనన్న కాలనీవాసుల మొర
- వేసవి సమీపిస్తుండటంతో మరింతగా నీటికరువు



జగనన్న కాలనీలో నీటి కొనుగోలుకు ఉపయోగిస్తున్న ట్యాంకర్లు



జగనన్న కాలనీలో ఏర్పాటు చేసిన విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్లు

వినుకొండ టౌన్, ఫిబ్రవరి 20: విద్యుత్ బకాయిలు చెల్లించకపోవడంతో జగనన్న కాలనీలో విద్యుత్ సౌకర్యం తొలగించడంతో స్థానికులు నీటి కోసం తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. మండలంలోని వెంకుపాలెం సమీపంలో జగనన్న కాలనీ పేరుతో డిసెంబరు 25, 2020 సంవత్సరంలో జగనన్న కాలనీ నిర్మాణానికి 5275 పట్టాలు పంపిణీ చేశారు. అనంతరం పట్టాలు పొందిన లబ్ధిదారులు ఇంటి నిర్మాణ పనులు చేపట్టారు. పనులు ముందుకు సాగకపోవడంతో ప్రభుత్వమే ఆర్‌పీఎల్, ఎలక్ట్రికల్ ఇంజనీర్, జననీ కనస్ట్రక్షన్, ముద్దుకృష్ణ కనస్ట్రక్షన్స్, రామ్ కనస్ట్రక్షన్స్ వారికి సుమారు 2500 ఇళ్ల నిర్మాణానికి కాంట్రాక్టు ఇచ్చారు. మరికొంతమంది సొంతగా ఇళ్లు నిర్మించుకునేందుకు పనులు ప్రారంభించారు. ఇంటి నిర్మాణాలు చేపట్టిన కాంట్రాక్టర్లు పని ప్రాంతంలో యంత్రాల సాయంతో బ్రిక్స్ తయారీ పనులు చేపట్టారు. దీంతో సుమారు రూ.40లక్షల మేరకు విద్యుత్ బకాయిలు పేరుకుపోవడంతో విద్యుత్ బకాయిలు చెల్లించాలని పలుమార్లు విద్యుత్ శాఖ అధికారులు సూచించారు. గృహనిర్మాణ శాఖ, మున్సిపల్ శాఖ అధికారులు పట్టనట్లు వ్యవహరించడంతో చివరకు త్రీఫేజ్ విద్యుత్ తొలగించడంతో నీటికి తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. వ్యక్తిగతంగా ఇళ్ల నిర్మాణ పనులు ప్రారంభించిన, శ్లాబ్ పూర్తిచేసిన గృహ యజమానులతో స్థానికంగా నివసిస్తున్న వారికి గతనెల రోజులుగా కాలనీలో నీటి సౌకర్యం కొరవడటంతో ట్యాంకర్ల ద్వారా నీటిని కొనుగోలు చేసి పనులు చేపట్టాల్సి వస్తుందని స్థానికులు వాపోతున్నారు.

పేరుకుపోయిన విద్యుత్ బకాయిలు

జగనన్న కాలనీలో మొత్తం 13 విద్యుత్ మీటర్ల ద్వారా కాలనీ వాసులకు విద్యుత్ శాఖ అధికారులు విద్యుత్ సౌకర్యాన్ని కల్పించారు. పేరుకుపోయిన బకాయి వివరాలను పరిశీలిస్తే... 1342056001085 నంబరు గల మీటరుకు రూ.70,170లు, 1086కు రూ.27,551లు, 58000847కు రూ.9,229, 1000280కు రూ.28,84,729లు, 1000281కు రూ.7,82,380లు, 282కు రూ. 10, 998లు, 283కు రూ.29,064లు, 284కు రూ.10,716లు, 285కు రూ. 11,119, 5001449కు రూ.8,078లు, 1000369కు రూ.2,08,096లు, 378కి రూ.8,078లు, 513కు రూ.9,573లు మొత్తం రూ.40,69,781 బకాయిలు చెల్లించకపోవడంతో విద్యుత్‌శాఖ అధికారులు విద్యుత్ సర్వీస్‌ను తొలగించారు.

నీటి కొరతపై నిర్మాణదారుల్లో ఆగ్రహం

జగనన్న కాలనీలో కాంట్రాక్టు నిర్మాణాలతో పాటు కొందరు వ్యక్తిగతంగా ఇంటి నిర్మాణాలకు పనులు ప్రారంభించారు. కొందరు ఫౌండేషన్ నిర్మించుకోగా మరికొందరు లెంటిల్ లెవల్ నుంచి శ్లాబ్ పనులు ముమ్మరంగా సాగిస్తున్న నేపథ్యంలో నీటి కొరత ఏర్పడటంతో అధికారుల తీరుపై వారు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. వేసవి సమీపిస్తున్న నేపథ్యంలో విద్యుత్ సౌకర్యం లేక కనీసం తాగునీరు దొరికే పరిస్థితి లేకపోవడంతో కాలనీలో నివాసం ఉంటున్న సుమారు 50కుటుంబాల వారు నిత్యం కిలోమీటర్ల కొద్ది ప్రయాణించి నీటిని కొనుగోలు చేసే పరిస్థితి జగనన్న కాలనీలో నెలకొని ఉంది. ఇప్పటికైనా జిల్లా అధికారులు స్పందించి కాలనీలో విద్యుత్ సమస్యను పరిష్కరించి రానున్న వేసవిని దృష్టిలో పెట్టుకొని నీటి సౌకర్యం కల్పించాలని స్థానికులు కోరుతున్నారు.

ఈ విషయంపై మున్సిపల్ కమిషనర్ కృష్ణవేణిని వివరణ కోరగా త్వరలో జగనన్న కాలనీని సందర్శించి తమ పరిధిలో ఏం చేయాలో అధికారులతో చర్చించి సమస్యను పరిష్కరిస్తామని తెలిపారు.

వైసీపీ అరాచక పాలనను పారదోలేందుకు ప్రజలు సిద్ధం కావాలి

జిల్లా టీడీపీ అధ్యక్షుడు ఆంజనేయులు



వైసీపీ అరాచక పాలనపై ప్రచారం చేస్తున్న పల్నాడు జిల్లా టీడీపీ అధ్యక్షుడు జీవీ ఆంజనేయులు

వినుకొండ, ఫిబ్రవరి 20: రాష్ట్రంలో వైసీపీ అరాచక పాలనను పారద్రోలేందుకు ప్రజలు సిద్ధం కావాలని పల్నాడు జిల్లా టీడీపీ అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు అన్నారు. పట్టణంలోని 28వ వార్డు ఓబయ్య కాలనీలో పట్టణ పార్టీ అధ్యక్షుడు ఆయూబ్‌ఖాన్ అధ్యక్షతన బాబు ష్యూరిటీ భవిష్యత్ గ్యారెంటీ కార్యక్రమాన్ని 2వ రోజు సోమవారం రాత్రి నిర్వహించారు. ముందుగా ప్రతి ఇంటికి వెళ్లి భవిష్యత్ గ్యారెంటీ బాబు ష్యూరిటీ పథకాల గురించి ప్రజలకు వివరిస్తూ కరపత్రాలను అందజేశారు. అనంతరం జీవీ ఆంజనేయులు మాట్లాడుతూ చంద్రబాబు అధికారంలోకి వచ్చిన వెంటనే తల్లికి వందనం పేరుతో ఏటా ప్రతి విద్యార్థికి రూ.15వేలు, ఆడబిడ్డ నిధి పథకం ద్వారా ప్రతి స్త్రీకి నెలకు రూ.1500లు, దీపం పథకం ద్వారా సంవత్సరానికి మూడు గ్యాస్ సిలెండర్లు ఉచితం, నిరుద్యోగ భృతి రూ.3వేలు, ఇంటింటికి తాగునీటి కనెక్షన్, మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం వంటి కార్యక్రమాల గురించి వివరించారు. రానున్న ఎన్నికల్లో రాష్ట్ర భవిష్యత్ కో సం తెలుగుదేశంను ఆశీర్వదించాలని ప్రజలను కోరారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

ఘనంగా ఎమ్మెల్యే బొల్లా జన్మదిన వేడుకలు



వెంకటేశ్వరస్వామి ఆలయంలో పూజా కార్యక్రమాల్లో పాల్గొన్న బొల్లా కుటుంబసభ్యులు

వినుకొండ టౌన్, ఫిబ్రవరి 20: స్థానిక ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు జన్మదినాన్ని పురస్కరించుకొని పట్టణంలోని అలివేలు మంగా పద్మావతి సమేత వెంకటేశ్వరస్వామి దేవాలయంతో పాటు గుంటి ఆంజనేయస్వామి దేవాలయంలో బ్రహ్మనాయుడు కుటుంబ సమేతంగా స్వామివార్లకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. గుంటి ఆంజనేయస్వామి దేవాలయంలో ఆకుపూజ నిర్వహించి స్వామివారి తీర్థప్రసాదాలు స్వీకరించారు.

● శావల్యాపురం: ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు జన్మదిన వేడుకలను మండలంలోని వేల్పూరు, శావల్యాపురం తదితర గ్రామాల్లో వైసీపీ నాయకులు మంగళవారం ఘనంగా నిర్వహించారు. వేల్పూరులోని వైఎస్సార్ విగ్రహం వద్ద ఎంపీపీ ముండ్లమూరి సుహాసిని అనీల్‌కుమార్, సొసైటీ చైర్మన్ నాగులపాటి చెన్నయ్యల ఆధ్వర్యంలో పుట్టినరోజు కేకును కట్‌చేసి ఎమ్మెల్యేకు శుభాకాంక్షలు తెలియజేశారు. వైసీపీ నేతలు గుత్తా కోటేశ్వరరావు, తూమాటి కబ్బారావు, స్వర్ణాల వెంకట్రావు, ముండ్రు రాఘవరావు, నాగులపాటి శ్రీను పాల్గొన్నారు. శావల్యాపురం సెంటర్లోని వైఎస్సార్ విగ్రహం వద్ద మండల కన్వీనర్ భీమని అంకారావు ఆధ్వర్యంలో జన్మదిన కేకును కట్‌చేసి ఎమ్మెల్యేకు శుభాకాంక్షలు తెలియజేశారు.

బాబుకు ఆంధ్రలో ఇల్లే లేదు: ఎమ్మెల్యే బొల్లా

వినుకొండ టౌన్, ఫిబ్రవరి 20: ఆంధ్రలో ఇల్లు కట్టించుకోలేని నీవు ఆంధ్రకు ఏం చేస్తావని స్థానిక ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు చంద్రబాబునుద్దేశించి విమర్శించారు. బ్రహ్మనాయుడు జన్మదినం సందర్భంగా పల్నాడు రోడ్డులో మంగళవారం ఏర్పాటుచేసిన బహిరంగ సభ ఏర్పాటుచేశారు. ఈ సందర్భంగా వైసీపీ ఎంపీ అభ్యర్థిగా వినుకొండ వచ్చిన అనిల్‌కుమార్ మాట్లాడుతూ నరసరావుపేట పార్లమెంటు పరిధిలో ఎమ్మెల్యేగా పోటీచేస్తున్న అభ్యర్థుల కంటే చిన్నవాడినని, అందరూ కలిసి తనను ఢిల్లీకి పంపిస్తారని ఆశాభావం వ్యక్తంచేశారు. అనంతరం బ్రహ్మనాయుడు మాట్లాడుతూ ఇటీవల చంద్రబాబునాయుడు బాబుష్యూరిటీ పేరుతో మాట్లాడటం హాస్యాస్పదంగా ఉందన్నారు. బ్రహ్మనాయుడు తనయుడు గిరిబాబు మాట్లాడుతూ చేపల చెరువు నిర్వహణ, ఆదాయ అర్జనకు బొల్లా అంగీకరించకపోవడంతో టీడీపీలో చేరేందుకు మక్కెన సిద్ధమయ్యారని విమర్శించారు. సభకు అనుకున్నస్థాయిలో కార్యకర్తలు హాజరుకాకపోవడంపై ఆ పార్టీ నాయకులు కొందరు నిరుత్సాహానికి గురయ్యారు.

అనిల్‌కుమార్‌కు ఘనస్వాగతం

శావల్యాపురం, ఫిబ్రవరి 20: ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు జన్మదిన వేడులకు వినుకొండకు విచ్చేయుచున్న నర్సరావుపేట వైసీపీ ఎంపీ అభ్యర్థి అనిల్‌కుమార్ యాదవ్‌కు శావల్యాపురం మండలం గంటవారిపాలెం వద్ద ఘన స్వాగతం లభించింది. ఎంపీపీ ముండ్లమూరి సుహాసిని అనిల్‌కుమార్, సొసైటీ చైర్మన్ నాగులపాటి చెన్నయ్యల ఆధ్వర్యంలో వేల్పూరు నుంచి వైసీపీ నాయకులు, కార్యకర్తలు 200బైకులపై ర్యాలీగా వచ్చి అనిల్ కుమార్‌కు స్వాగతం పలికారు.

లయోలాలో సైన్స్ ఎగ్జిబిషన్

వినుకొండ, ఫిబ్రవరి 20: స్థానిక ఆర్టీసీ బస్టాండ్ వద్ద ఉన్న లయోలా ఇంగ్లీష్ మీడియం స్కూల్లో సైన్స్ ఎగ్జిబిషన్ మంగళవారం నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా మండల విద్యాశాఖ అధికారి జఫ్రుల్లా ఎగ్జిబిషన్‌ను సందర్శించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ మార్నేని బాలశౌరయ్య, వైస్ ప్రిన్సిపాల్ టి.వీర, ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

బాల్య వివాహాలను ప్రోత్సహిస్తే కఠిన చర్యలు: సీడీపీవో

వినుకొండ టౌన్, ఫిబ్రవరి 20: బాల్యవివాహాలకు ప్రత్యక్షంగా, పరోక్షంగా ప్రోత్సహించినా, హాజరైనా జైలు శిక్షతో పాటు లక్ష రూపాయలు జరిమానా విధించనున్నట్లు మహిళా శిశుసంక్షేమ శాఖ సీడీపీవో ఎం.అనురాధ తెలిపారు. పట్టణంలోని కేజీబీవీలో బాల్య వివాహాలపై మంగళవారం అవగాహన సదస్సు నిర్వహించారు. 2006 బాల్య వివాహాల నిషేధిత చట్టం గురించి విద్యార్థినులకు తెలిపారు. అమ్మాయిలకు 18, అబ్బాయిలకు 21సంవత్సరాలు దాటిన తరువాత మాత్రమే వివాహాలు జరిపించాలన్నారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ సూపర్‌వైజర్లు కె.శ్రీలత, శేషకుమారి, విన్నాసమ్మ, పాఠశాల ఉపాధ్యాయిలు, సిబ్బంది పాల్గొన్నారు.

వైభవంగా భీష్మ ఏకాదశి పూజలు



పూజా కార్యక్రమాల్లో పాల్గొన్న భక్తులు

వినుకొండ, ఫిబ్రవరి 20: పట్టణంలోని శ్రీనివాసనగర్‌లోని అలివేలు మంగా పద్మావతి వెంకటేశ్వరస్వామి ఆలయంలో భీష్మ ఏకాదశి వేడుకలను మంగళవారం భక్తులు ఘనంగా నిర్వహించారు. వేడుకల్లో భాగంగా స్వామివారికి వేకువజాము నుంచి లక్షతులసి ఆకుపూజలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. పూజా కార్యక్రమాల్లో పాల్గొన్న భక్తులకు నిర్వాహకులు తీర్థప్రసాదాలను పంపిణీ చేశారు.

శివాలయంలో జీవీ ఆంజనేయులు దంపతుల ప్రత్యేక పూజలు

భీష్మ ఏకాదశి సందర్భంగా పట్టణంలోని బోసుబొమ్మసెంటర్‌లోని ప్రసన్నరామలింగేశ్వరస్వామి దేవాలయంలో పల్నాడు జిల్లా టీడీపీ అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు సతీమణి లీలావతితో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ నిర్వాహకులు ఆంజనేయులు దంపతులను దుశ్శాలువాలతో ఘనంగా సన్మానించారు.

టీడీపీలోకి మాజీ ఎంపీపీ వెంకటకోటయ్య

ఈపూరు, ఫిబ్రవరి 20: మాజీ ఎంపీపీ బొల్లా వెంకట కోటయ్య టీడీపీలో చేరేందుకు సుముఖతం వ్యక్తం చేసినట్లు ఆ పార్టీ జిల్లా అధికారప్రతినిధి రాపర్ల జగ్గారావు మంగళవారం తెలిపారు. 2019 ఎన్నికలలో వైసీపీకి మద్దతు తెలిపాడు. గత కొంత కాలంగా వైసీపీకి దూరంగా ఉంటూ స్వచ్ఛంద సంస్థ ఏర్పాటుచేసి నియోజకవర్గంలో పలు సేవా కార్యక్రమాలు చేస్తున్నారు. వైసీపీకి రాజీనామా చేసి తన అనుచరులుతో కలిసి ఈ నెల 22వ తేదీన టీడీపీలో చేరుతున్నట్లు తెలిపారు.

అప్పాపురంలో డ్రోన్ సర్వే

నూజెండ్ల, ఫిబ్రవరి 20: మండలంలోని వీ అప్పాపురంలో మంగళవారం అధికారులు డ్రోన్ సర్వే నిర్వహించారు. ఈ సందర్భంగా మండల సర్వేయర్ చండీరాణి మాట్లాడుతూ మండలంలోని అగ్రహార గ్రామాలైన వీ అప్పాపురం, తిమ్మాపురం, కొండ్రప్రోలుకు సంబంధించి సుమారు ఐదు వేల ఎకరాలు డ్రోన్ సర్వే ద్వారా మ్యాపింగ్ చేసినట్టు తెలిపారు. సర్వేలో డ్రోన్ కెమేరాలతో తీసిన ఫొటో మ్యాప్‌లు అవసరం అన్నారు. కార్యక్రమంలో సొసైటీ చైర్‌పర్సన్ పొట్లపల్లి పిచ్చిరెడ్డి, మాజీ ఎంపీటీసీ మార్కాపురం అల్లురెడ్డి, గ్రామ సర్వేయర్ ప్రియాంక తదితరులు పాల్గొన్నారు.

మక్కెనను కలిసిన కూరగాయల వర్తకసంఘ నాయకులు

వినుకొండ టౌన్, ఫిబ్రవరి 20: ఇటీవల వైసీపీకి రాజీనామా చేసిన మాజీ ఎమ్మెల్యే మక్కెన మల్లికార్జునరావును పట్టణంలోని కూరగాయల మార్కెట్ హోల్‌సేల్, రిటైల్ వర్తకవ్యాపారులతో పాటు కాపు సేవాసమితి నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి వినుకొండలోని రాజకీయ అంశాలపై కూలంకషంగా చర్చించారు. మక్కెన నిర్ణయానికి మేమంతా కట్టుబడి అయన వెంట నడిచేందుకు సిద్ధమని నాయకులు తెలిపారు.

లింగనిర్ధారణ పరీక్షలు నేరం: డాక్టర్ నాగేంద్రబాబు

ఈపూరు, ఫిబ్రవరి 20: లింగ నిర్ధారణ నేరమని అలా చేస్తే జైలు శిక్ష అనుభవించాల్సి ఉంటుందని కొచ్చెర్ల ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్యకేంద్రం డాక్టర్ డీ నాగేంద్రబాబు హెచ్చరించారు. ఈపూరు ఐసీడీఎస్ ప్రాజెక్టు కార్యాలయంలో మంగళవారం బేటి బచావో బేటీ పడావో కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన డాక్టర్ నాగేంద్రబాబు మాట్లాడుతూ బాలికలకు చిన్న వయస్సులో వివాహం చేయడం వలన మాతృమరణాలు, శిశు మరణాలు సంభవిస్తాయన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ చెంచయ్య, డాక్టర్ నవీన్, ఐసీడీయస్ ప్రాజెక్టు సీడీపీవో అరుణ అంగన్వాడీ కార్యకర్తలు, ఏఎన్ఎంలు, వైద్య, ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

గ్రామాల అభివృద్ధికి చొరవ చూపాలి: ఎంపీపీ

నూజెండ్ల, ఫిబ్రవరి 20: గ్రామాల అభివృద్ధిలో అధికారులు, ప్రజా ప్రతినిధులు సమన్వయంతో పనిచేయాలని ఎంపీపీ మేడం జయ రామిరెడ్డి అన్నారు. స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో మంగళవరం మండల సర్వసభ్య సమావేశం జరిగింది. కార్యక్రమంలో ఎంపీడీవో పీ వీరభద్రాచారి, మండల స్థాయి అధికారులు ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.





ఎస్ఎస్‌పీ కాలనీలో ఏర్పాటుచేసిన వైసీపీ అల్లరిమూకలు చించిన టీడీపీ బ్యానర్లు, అనిల్ రాక సందర్భంగా రోడ్డుపై నిలిపివేసిన వాహనాలు

అనిల్ రాకపై వైసీపీ నాయకుల హడావిడి

● అడుగడుగునా వాహనదారులకు పోలీసుల ఆంక్షలు
● ఎస్ఎస్‌పీ కాలనీలో టీడీపీ బ్యానర్ల చించివేత

వినుకొండ టౌన్, ఫిబ్రవరి 20: వైసీపీ పార్లమెంటు ఎంపీ అభ్యర్థి అనిల్‌కుమార్ మొట్టమొదటిసారిగా వినుకొండకు వస్తున్న సందర్భంగా ఆ పార్టీ నేతల హడావుడికి ప్రజలు తీవ్రంగా ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వచ్చింది. ప్రధానంగా నరసరావుపేట రోడ్డు మార్గాన ఆయన రాక సందర్భంగా పార్లమెంటు పరిధిలోని వివిధ పోలీస్‌స్టేషన్‌ల నుంచి పోలీసులను పెద్దసంఖ్యలో వినుకొండకు పిలిపించి చేసిన హడావుడి పట్టణ ప్రజలను విస్మయానికి గురిచేసింది. మధ్యాహ్నం నుంచే రోడ్డుపై ప్రయాణించే వాహనాలకు పలు ఆంక్షలు విధించడంతో భారీ వాహనాలు రోడ్డుపై నిలిచిపోవాల్సి వచ్చింది. నరసరావుపేట నుంచి వివిధ ఇంజనీరింగ్ కళాశాలల్లో చదివే విద్యార్థులు ఊరేగింపు కార్యక్రమం సందర్భంగా రోడ్డుపై నిలిచిపోవడంతో బస్సుల్లోని విద్యార్థులు ఇళ్లకు చేరేందుకు రాత్రి 7గంటల వరకు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ఇదిలా ఉండగా పట్టణంలో ఏర్పాటుచేసిన బహిరంగ సమావేశానికి వివిధ గ్రామాల నుంచి ఆ పార్టీ శ్రేణులు బైక్ ప్రదర్శన కారణంగా స్థానికులు ఇబ్బందులుపడ్డారు. కొందరు అల్లరిమూకలు ఎస్ఎస్‌పీ కాలనీలో టీడీపీ నాయకులు ఏర్పాటుచేసిన బ్యానర్లను చించడంతో ఉద్రిక్త పరిస్థితి నెలకొంది. గతంలో ఎన్నడూ లేనివిధంగా పట్టణంలో ఘర్షణలు సృష్టించేందుకే అల్లరిమూకలు బ్యానర్లు చించడంపై టీడీపీ నేతలు ఆగ్రహం వ్యక్తం చేశారు.

విషజ్వరాల నివారణకు ప్రత్యేక చర్యలు

ఎఫెక్ట్



వైద్య శిబిరాన్ని పరిశీలిస్తున్న ఎంపీడీవో కవితాచౌదరి

ఇర్లపాడు (శావల్యాపురం) ఫిబ్రవరి 20: మండలంలోని ఇర్లపాడులో నెలరోజులుగా వెంటాడుతున్న విషజ్వరాలను నివారించేందుకు ఎట్టకేలకు ప్రభుత్వ యంత్రాంగం చర్యలు చేపట్టింది. మంగళవారం ఆంధ్రజ్యోతి దినపత్రికలో వెలువడిన విషజ్వరాలతో ఇర్లపాడు విలవిల అన్న కథనానికి స్పందించిన అధికారులు మంగళవారం ఇర్లపాడును సందర్శించి జ్వరాలకట్టడికి ప్రత్యేక చర్యలు చేపట్టారు. వైద్యాధికారి రాధాకృష్ణన్ ఆధ్వర్యంలో వైద్యసిబ్బంది జ్వరబాధితుల ఇళ్ళను సందర్శించి వారి ఆరోగ్య పరిస్థితిపై ఆరా తీశారు. గ్రామంలో వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసి 80మంది రోగులకు, అనుమానితులకు డెంగీ, మలేరియా పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ప్రజలకు వ్యక్తిగత పరిశుభ్రత, పరిసరాల పరిశుభ్రతపై అవగాహన కల్పించారు. వైద్య శిబిరాన్ని ఎంపీడీవో కొర్రపాటి కవితాచౌదరి సందర్శించి జ్వరబాధితులను పరామర్శించారు. వినుకొండ మలేరియా సబ్‌యూనిట్ అధికారులు సుబ్బారావు ఇర్లపాడును సందర్శించి పరిసరాలు, మురికి కాలువలు, నీరునిల్వ ఉండే ప్రదేశాలను పరిశీలించారు. దోమల నివారణకు ఎబెట్ ద్రావణాన్ని పిచికారీ చేయించారు. పంచాయతీ కార్యదర్శి అశోక్‌చౌదరి, హెల్త్‌సూపర్‌వైజర్ ఉమాదేవి, ఏఎన్ఎంలు విజయలక్ష్మి, ఆశాలు పాల్గొన్నారు.

ఘనంగా ఎల్లమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ఠ

గంటవారిపాలెం (శావల్యాపురం) ఫిబ్రవరి 20: మండలంలోని పోట్లూరు పరిధిలోని గంటవారిపాలెం అద్దంకి బ్రాంచ్ కెనాల్ వద్దనున్న గోపయ్య సమేత శ్రీలక్ష్మీ తిరుపతమ్మ దేవాలయ ప్రాంగణంలో మావురాల ఎల్లమ్మతల్లి విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవాన్ని మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఆలయ ధర్మకర్త గోనుగుంట్ల వెంకట్రావు ఆధ్వర్యంలో భక్తులు ఎల్లమ్మ తల్లి విగ్రహాన్ని ప్రతిష్ఠించి ప్రత్యేక పూజలు చేశారు. విగ్రహదాతలు గంటవారిపాలెంకు చెందిన మాకినేని సురేంద్రబాబు, పద్మ దంపతులు ఎల్లమ్మతల్లికి అర్చనలు, అభిషేకాలు నిర్వహించారు. అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. 23న శ్రీలక్ష్మీతిరుపతమ్మ, గోపయ్యల కల్యాణోత్సవాన్ని నిర్వహిస్తామని ధర్మకర్త వెంకట్రావు తెలిపారు.

ప్రత్తిపాటి ఫౌండేషన్ ఆర్థికసాయం

చిలకలూరిపేట అర్బన్, ఫిబ్రవరి 20: పట్టణంలోని 23వ వార్డుకు చెందిన నాయుడు హనుమంతరావు గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న విషయం తెలుసుకున్న మాజీ మంత్రి ప్రత్తిపాటి పుల్లారావు అతన్ని పరామర్శించి వారికి వైద్య ఖర్చుల నిమిత్తం ప్రత్తిపాటి ఫౌండేషన్ ద్వారా రూ.10వేలు ఆర్థిక సాయాన్ని టీడీపీ నాయకులు కంచర్ల శ్రీనివాసరావు, గుడిపల్లి సాంబశివరావు, తెల్లపాటి మోహన్‌కృష్ణ, కందుల రమణ, కంచర్ల కరుణ, మేకపోతుల బొల్లయ్య, నిమ్మకాయల ప్రసాదుల ద్వారా వారికి ఆర్థిక సాయాన్ని అందించటం జరిగింది.

నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత

చిలకలూరిపేట, ఫిబ్రవరి 20: బుధవారం ఉదయం 9గంటల నుంచి మధ్యాహ్నం 2గంటల వరకు టౌన్-1 పరిధిలోని కళా మందిర్ సెంటర్, శంకరరావు ఆస్పత్రి, మద్ది మల్లయ్య వీధి, మారెళ్ళవారి వీధుల్లో విద్యుత్ సరఫరా నిలిపివేస్తామని ఆ శాఖ డీఈఈ ఆర్ అశోక్‌కుమార్ మంగళవారం తెలిపారు. ఈ ప్రాంతాల్లో విద్యుత్ లైన్‌ల మరమ్మతుల కారణంగా సరఫరా నిలిపి వేస్తున్నట్టు ఆయన పేర్కొన్నారు. వినియోగదారులు గమనించి సహకరించాలని కోరారు.

రూ.20 లక్షల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు పంపిణీ

చిలకలూరిపేట, ఫిబ్రవరి 20: పట్టణంలోని గుర్రాల చావిడి ప్రాంతానికి చెందిన రహంతుల్లా కుటుంబ సభ్యులకు రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి విడదల రజిని మంగళవారం రూ.20లక్షల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును అందజేశారు. రహంతుల్లా ఇటీవల మరణించగా ఆయనకు ఐన ఆస్పత్రి బిల్లులను సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా చెల్లించారు. కాగా చిలకలూరిపేట నియోజకవర్గ వైసీపీ సమన్వయకర్త మల్లెల రాజేష్ నాయుడు కూడా తన సొంత నిధులు రూ.2 లక్షలు ఆ కుటుంబానికి అందజేశారు.

ఎస్టీయూ రాష్ట్ర ఆర్థిక కార్యదర్శిగా కోటేశ్వరరావు

నాదెండ్ల, ఫిబ్రవరి 20: ఎస్టీయూ రాష్ట్ర ఉపాధ్యాయ సంఘం (ఎస్టీయూ) రాష్ట్ర ఆర్థిక కార్యదర్శి కే కోటేశ్వరరావును ఎన్నుకున్నారు. భీమవరంలో జరిగిన 77వ వార్షిక కౌన్సిల్ సమావేశాల్లో ఆయనను ఎన్నుకున్నారు. ప్రస్తుతం కోటేశ్వరరావు గణపవరంలోని కెల్లంపల్లి భద్రాచలం ఉన్నత పాఠశాలలో అసిస్టెంట్ సోషల్ టీచర్‌గా పని చేస్తున్నారు. గతంలో ఆయన ఉమ్మడి గుంటూరు జిల్లా గౌరవ అధ్యక్షుడిగా, జిల్లా అదనపు ప్రధాన కార్యదర్శిగా, రాష్ట్ర ఎస్టీయూ పీఆర్‌సీ కన్వీనర్‌గా వ్యవహరించారు. రాష్ట్ర స్థాయి పదవికి ఎంపికవటంపై ఆయనను పాఠశాల హెచ్‌ఎం కృష్ణానాయక్, స్టాఫ్ సెక్రటరీ రత్నరాజు తదితరులు అభినందించారు.

అంకమ్మ తల్లి దేవాలయానికి విరాళం

నాదెండ్ల, ఫిబ్రవరి 20: మండలంలోని బుక్కాపురంలో నిర్మిస్తున్న అంకమ్మ తల్లి దేవాలయానికి వైసీపీ సమన్వయకర్త మల్లెల రాజేష్ నాయుడు రూ.40వేలు విరాళాన్ని అందించారు. ఆయన తరుపున సోదరుడు మల్లెల కోటేశ్వరరావు విరాళం అందించటంతో పాటు మరో వంద సిమెంట్ కట్టలను అందజేశారు. అదేవిధంగా అనారోగ్యంతో బాధపడుతున్న సారమ్మకు రూ.20వేలు ఆర్థికసాయాన్ని కోటేశ్వరరావు అందజేశారు.

హెచ్‌ఐవీ - ఎయిడ్స్‌పై అవగాహన

నాదెండ్ల, ఫిబ్రవరి 20: రాష్ట్ర ఎయిడ్స్ నియంత్రణ సంస్థ ఆధ్వర్యంలో కళాజాత బృందం వారు మంగళవారం హెచ్‌ఐవీ/ఎయిడ్స్‌పై అవగాహన కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు. గణపవరంలో కళాజాత బృందం వీధి నాటక ప్రదర్శన చేశారు. ఎయిడ్స్ బాధితులపై వివక్ష చూపకుండా సమాజంలో ఏ విధంగా జీవించాలనే విషయంపై కార్యక్రమంలో బీ మల్లికార్జునరావు, క్రిస్టియన్ అసోసియేషన్ ఫర్ మెడికల్ మిషన్ సంస్థ సభ్యులు కే పవన్ కల్యాణ్, ఏఎన్ఎం సీహెచ్ మహాలక్ష్మి, షమీమ్, లక్ష్మి, నాగరత్నం తదితరులు పాల్గొన్నారు.

జూదరుల అరెస్టు

నాదెండ్ల, ఫిబ్రవరి 20: మండలంలోని గణపవరం గ్రామ పరిధిలోని చామంతి వారి వీధిలో కోతముక్క ఆడుతున్న ముగ్గురిని పోలీసులు మంగళవారం అరెస్టు చేశారు. వారి వద్ద నుంచి రూ.5,640 స్వాధీనం చేసుకున్నట్లు ఎస్ఐ బలరామిరెడ్డి తెలిపారు.